సీపీఐ మంగళగిరి బహిరంగ సభ దృశ్యమాలిక

విశాలాంధ్ర
గుంటూరు జిల్లా

కాంగ్రెస్ పార్టీ మండల కమిటీ ఏర్పాటు

విశాలాంధ్ర-తాడేపల్లి : ఎంటీ ఎంసీ పరిధిలోని ఉండవల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం నియోజకవర్గ ఇన్ ఛార్జ్ షేక్ సలీం ఆధ్వర్యంలో పార్టీ తాడేపల్లి మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు. కాంగ్రెస్ తాడేపల్లి మండల కార్య గౌరవ అధ్యక్షురాలుగా దండా బత్తుల రజిని, మండల అధ్యక్షులుగా పటాన్ సుభాని, కార్యదర్శిగా యేపూరి ఆదయ్య, జనరల్ సెక్రటరీగా ఉప్పు హరిబాబు, తాడేపల్లి మండల కార్యదర్శిగా చవ్వాకుల రాఘవరావు, వైస్ ప్రెసిడెంట్‌గా గాదే పోతురాజు, జాయింట్ సెక్రటరీగా తిరుమల శెట్టి వెంకటేశ్వరరావు, వైస్ ప్రెసిడెంట్ రూరల్ మున్నంగి దశరథరెడ్డి, వైస్ ప్రెసిడెంట్ షేక్ జానీ, కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ కమిటీ మెంబర్ షేక్ జాన్‌బాషా, జాయింట్ సెక్రెటరీ ప్రాతూరు సాల్మన్‌లతో నూతన కమిటీ ఏర్పాటైంది. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు దర్శనపు శామ్యూల్, కాపు సంఘం జిల్లా అధ్యక్షులు రేమిగి శెట్టి హనుమంతరావు, మంగళగిరి మండల రూరల్ అధ్యక్షులు పుప్పాల కృష్ణారావు చౌదరి, పట్టణ కాంగ్రెస్ పార్టీ మహిళ అధ్యక్షురాలు కూర్మాల రాధిక, సీనియర్ నాయకులు గోలి సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ నేతలకు అమరావతి రైతుల ఘన స్వాగతం

విశాలాంధ్ర-తుళ్లూరు/తాడికొండ: రాష్ట్రాన్ని రక్షించండి దేశాన్ని కాపాడండి అనే నినాదంతో ఈ నెల 17న విశాఖ నుండి బయలుదేరిన బస్సు యాత్ర శనివారం రాజధాని అమరావతికి చేరింది. తుళ్లూరులో అమరావతి జేఏసీ నాయకులు, రైతులు సీపీఐ నేతలకు ఘన స్వాగతం పలికారు. జై అమరావతి జై జై అమరావతి ఒకే రాష్ట్రం ఒకే రాజధాని, మూడు రాజధానులు వద్దు ఒకే రాజధాని ముద్దు అంటూ నినాదాలు చేశారు. అమరావతి నిర్మాణానికి సీపీఐ అండగా నిలవాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలక విజయ్ కుమార్, అమరావతి జేఏసీ దళిత జేఏసీ నాయకులు సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కే రామకృష్ణకు వినతి పత్రం అందజేశారు. ప్రజానాట్యమండలి వారి నిర్వహించిన ప్రదర్శన రైతులను ఆకట్టుకుంది.

సీసీ రోడ్లకు శంకుస్థాపన

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : ఎమ్మెల్యే మహమ్మద్ ముస్తఫా ఆదేశాలతో గుంటూరు తూర్పు నియోజకవర్గ పరిధిలో ఉన్న 13వ వార్డులో సీసీ రోడ్లకు గుంటూరు వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి నూరి ఫాతిమా శనివారం శంఖుస్థాపన చేశారు. అనంతరం 15,17 వార్డుల్లో పారిశుధ్య పనులు జరుగుతున్న పని తీరుపై నూరి ఫాతిమా ఆకస్మిక పర్యటన చేశారు. ఈ సందర్భంగా ఆమె స్థానికులు నుంచి సమస్యలు అడిగి తెలుసుకుని తన దృష్టికి వచ్చిన డ్రెనేజీ లీక్‌ల పనులు తక్షణమే పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు తెలిపారు. స్పందించిన అధికార యంత్రాంగం లీకైన పనులు త్వరలోనే పూర్తి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో 13వ వార్డు కార్పోరేటర్ సంకూరి శ్రీను, 15 వార్డు కార్పోరేటర్ రామనబోయిన అజయ్ యాదవ్, 17వ వార్డు కార్పోరేటర్ ఫర్జాన, 12వ వార్డు ఇన్‌ఛార్జ్ సలీం, వైసీపీ నాయకులు బికారి తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి

విశాలాంధ్ర-తెనాలి : వార్డులలో జరుగు తున్న అభివృద్ధి పనులను వేగవంతం చేయా లని తెనాలి మున్సిపల్ ఛైర్‌పర్సన్ ఖాలేదా నసీం అన్నారు. శనివారం వైస్‌ఛైర్మన్ మాలేపాటి హరిప్రసాద్, పురపాలక సంస్థ అధికారులతో కలిసి విస్తృత పర్యటనలో జరుగుతున్న అభివృద్ధి పనులను మరింత వేగవంతం చేయాలని పురపాలక సంస్థ అధికారులకు సూచించారు. విస్తృతంగా పర్యటించి జరుగుతున్న పలు అభివృద్ధి పనులను పరిశీలించారు. తొలుత సబ్‌రిజిష్ట్రరు ఆఫీసు తూర్పువైపు జరుగుతున్న సిమెంట్ మురుగు కాలువ నిర్మాణ పునాదులను, పాత ప్రభుత్వ ఆసుపత్రి వెనుక లైట్లు, మురుగుకాలువలో పూడిక తీయవలసిందిగా ఆదేశించారు. కార్యక్రమంలో అసిస్టెంట్ కమీషనర్ అనూష, ఇంజనీరింగ్ అధికారులు, చుండూరు శాయి లక్ష్మణరావు ప్రభృతులు పాల్గొన్నారు.

అభివృద్ధిని విస్మరించి సంక్షేమం అంటే ఎలా?

విశాలాంధ్ర-తాడేపల్లి : రాష్ట్రంలో అభివృద్ధిని విస్మరించి కేవలం సంక్షేమానికే ప్రభుత్వం పరిమితమైతే ఎలా అని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, వర్గ సభ్యులు జి.ఈశ్వరయ్య ప్రశ్నించారు. భూ కబ్జాదారులు, దోపిడీదారులు, బియ్యం దొంగలు పాలకులు అయితే ప్రజలు బిచ్చగాళ్లుగా మారాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. నూతన పరిశ్రమల స్థాపన, ఉద్యోగాల సృష్టిని విస్మరించిన జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం కేవలం బటన్ నొక్కటానికి పరిమితమైందని విమర్శించారు. రాష్ట్రానికి ఒక రాజధాని దిక్కులేని పరిస్థితి ఉంటే మూడు రాజధానులతో ప్రయోజనం ఏమిటని నిలదీశారు. జగన్ రెడ్డి ఎక్కడ కూర్చున్న రాష్ట్రానికి ఒరిగేది ఏమీ లేదని అన్నారు. చేనేత కార్మికుల బాధలు స్థానిక ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డికి కనిపించడం లేదా అని ప్రశ్నించారు. రాష్ట్రంలో జరిగిన అభివృద్ధిపై చర్చకు సిద్ధమా అని సవాలు విసిరారు.

'అవంతిక ఫామ్‌ల్యాండ్స్' బ్రోచర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : కార్తికేయ డెవలపర్స్ ఆధ్వర్యంలో 'అవంతిక ఫామ్‌ల్యాండ్స్'వెంచర్‌ను ప్రారంభించినట్లు కార్తికేయ డెవెలపర్స్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ దేవిరెడ్డి ఏడుకొండలు తెలిపారు. ఈ మేరకు శనివారం ఫామ్‌ల్యాండ్ వెంచర్‌కు సంబంధించిన బ్రోచర్‌ను కాకానిరోడ్ అన్నపూర్ణ కాంప్లెక్స్‌లోని కార్తికేయ డెవెలపర్స్ కార్యాలయంలో వారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా దేవిరెడ్డి ఏడుకొండలు మీడియాతో మాట్లాడుతూ ప్రకాశం జిల్లా చిన్నారికట్ల జంక్షన్ నుంచి నేషనల్ హైవేకు ఆనుకుని మూడు కిలోమీటర్ల మేర ఈ భారీ ఫామ్‌ల్యాండ్స్ ప్రాజెక్టును చేపట్టినట్లు పేర్కొన్నారు. ఎర్ర చందనం, మహాఘని మొక్కలతో పాటుగా నివాసయోగ్యానికి అనుగుణంగా ఈ వెంచర్‌ను ఏర్పాటు చేసినట్లు ఏడుకొండలు స్పష్టంచేశారు.

కాశయ్యను పరామర్శించిన సగర నేతలు

విశాలాంధ్ర-మంగళగిరి : ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి ఎయిమ్స్‌లో చికిత్స పొంది కొలనుకొండలోని తమ నివాస గృహంలో విశ్రాంతి తీసుకుంటున్న నియోజకవర్గ సీపీఐ సహాయ కార్యదర్శి కంచర్ల కాశయ్యను శనివారం మంగళగిరి సగర సంఘం నాయకులు కలిసి పరామర్శించారు. సుమారు మూడు దశాబ్దాల నుంచి నిత్యం ప్రజలతో మమేకమై ప్రజా సమస్యలపై ఉద్యమాల చేస్తూ ప్రజలు మన్ననలు పొందుతున్న కాశయ్య త్వరగా కోలుకొని, తిరిగి యధావిధిగా ఉద్యమాల్లో పాల్గొనాలని వారు ఆకాంక్షించారు. గంగా భగీరథ సగర సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షులు పందేటి సాంబశివరావు, సగర సంఘం రాష్ట్ర కోశాధికారి కర్నాటి శివ సత్యనారాయణ, స్థానిక సంఘం కోశాధికారి గండికోట అచ్చయ్య తదితరులు కాశయ్యను పరామర్శించిన వారిలో ఉన్నారు.

నేతన్న విగ్రహ పనుల పరిశీలన

విశాలాంధ్ర-మంగళగిరి : నగరంలో నేతన్న సర్కిల్ వద్ద జరుగుతున్న నేతన్న విగ్రహం ఏర్పాటు పనులను నగరపాలక సంస్థ ఇంజనీరింగ్ విభాగ అధికారులతో కలిసి ఎమ్మెల్యే ఆర్కే పరిశీలించారు. సెప్టెంబర్ 1వ తేదీ నాటికి నేతన్న విగ్రహం ఏర్పాటుతో పాటు నేతన్న సర్కిల్ ప్రారంభోత్సవానికి ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులకు సూచనలు చేశారు.

ఏకలవ్య విగ్రహానికి నివాళి

విశాలాంధ్ర-తాడేపల్లి : ఎంటీఎంసీ పరిధిలోని తాడేపల్లి కార్పొరేషన్ కార్యాలయం ముందు ఉన్న ఏకలవ్య, అంబేద్కర్ విగ్రహాలకు ఎస్టీ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాజీ మున్సిపల్ కౌన్సిలర్ ఇట్టా భాస్కర్ మాట్లాడుతూ రాజ్యాంగం ప్రసాదించిన హక్కులను కాపాడుకోవాలంటే విద్య అవసరమని అన్నారు. గురువుపై అపార భక్తిని చాటి తన బొటన వేలును త్యాగం చేసిన ఏకలవ్యుడు నేటి తరానికి ఆదర్శ ప్రాయుడని అన్నారు. ఎస్టీ సంఘం జిల్లా అధ్యక్షులు కట్టా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ గిరిజనుల మహిళలపై దాడులు ఎక్కువయ్యాయని, దాడులను అరికట్టాలని హెచ్చరించారు. గిరిజనుల హక్కులు పరిరక్షించాలని కోరారు. ఎస్టీ నాయకులు ఉయ్యాల శ్రీనివాసరావు, ఉయ్యాల రామ కోటేశ్వరరావు, కుంభ కన్నారావు, కుంభ కళ్యాణ్, మేడ వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

ఎన్‌సీసీ యూనిట్ ప్రారంభం

విశాలాంధ్ర-తెనాలి : నందివెలుగులో శనివారం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో 22 (ఎ) బిఎన్‌టిఎన్‌ఎల్ నూతన యూనిట్‌ని కర్నల్ ఉమా శంకర్ ప్రారంభించారు. హైస్కూల్ ప్రధానోపా ధ్యాయిని జి.శివపార్వతి అధ్యక్షత వహించారు. ఎన్.సి.సి. 22 (ఎ) బిఎన్ సుబేదార్ మేజర్, మనోజ్ కుమార్, ఎన్‌సిసి అధికారులు పాల్గొన్నారు. కార్యక్రమంలో కె.నాగశిరీష, రామకృష్ణ, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు

విశాలాంధ్ర-తెనాలి : ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహనరెడ్డి ఆదేశాలతో తెనాలి నియోజకవర్గ శాసన సభ్యులు అన్నాబత్తుని శివకుమార్ ఆశీస్సులతో వైసీపీ కార్యదర్శులుగా నియమించిన దేవరపల్లి కిషోర్, కుక్కల ముక్తేశ్వరరావు, పోతురెడ్డి హేమలత ఎమ్మెల్యే శివకుమార్‌ని కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు.

ఓటర్ల నమోదుపై విచారణ చేపట్టిన కలెక్టర్

విశాలాంధ్ర-తాడికొండ: ఓటర్ల నమోదు విషయంలో అవకతవకలు జరిగాయని ఎన్నికల కమిషన్కు నివేదిక అందడంతో గుంటూరు జిల్లా కలెక్టర్ ఎం వేణుగోపాల్రెడ్డి శనివారం విచారణ చేపట్టారు. తాడికొండ గ్రామంలోని పోలింగ్ బూత్ 63, మరో బూత్ 65 లో విచారణ చేపట్టారు. గతంలో అధికారులు చేపట్టిన విచారణ న్యాయబద్ధంగా ఉందని కలెక్టర్ అంగీకరించారు. పలువురు ఓటర్లను కలిసి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఏవైనా సమస్యలు ఉంటే సంబంధిత అధికారులను నేరుగా కలవాలని విజ్ఞప్తి చేశారు.

క్రైస్తవుల సంక్షేమాన్ని విస్మరించి సీఎం పాలన

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: రాష్ట్రంలో క్రైస్తవుల సంక్షేమాన్ని విస్మరించి ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి పాలన సాగిస్తున్నారని టిడిపి క్రిస్టియన్ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు ఈటె స్వామి దాసు అన్నారు. శనివారం జిల్లా పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం జరిగింది. స్వామి దాసు మాట్లాడుతూ గుంటూరు జిల్లాలో క్రైస్తవుల అభివృద్ధికి 2014-2019లో చంద్రబాబు నాయుడు 49 చర్చిలకు 7 కోట్ల 14 లక్షలు ఇచ్చారన్నారు. క్రైస్తవులు ఆర్థికంగా ఎదగాలని సదుద్దేశంతో 679 మందికి ఒక్కొక్కరికి లక్ష రూపాయలు సబ్సిడీతో రూ.6.17 కోట్లు, మహిళలకు కుట్టు మిషన్లు, క్రైస్తవ యువతుల పెళ్లిళ్లకు ఆర్థిక సాయం, కోచింగ్ వెళ్లే విద్యార్థులకు 12 వేల రూపాయలు ఇవ్వడం జరిగిందన్నారు. రూ.16 కోట్లతో క్రిస్టియన్ భవన్‌నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు. జగన్ మోహన్ రెడ్డి క్రైస్తవ ఓట్లతో గెలిచి క్రైస్తవుల సంక్షేమాన్ని ఏమాత్రం పట్టించకపోగా నాలుగున్నర సంవత్సరం కాలంలో ఒక పైసా కూడా నిధులు మంజూరు చేయక పోవడం క్రైస్తవులపై కపట ప్రేమ అని విమర్శించారు. గుంటూరు జిల్లా క్రిస్టియన్ సెల్ అధ్యక్షులు కారంగి అనిల్ కుమార్, బాపట్ల జిల్లా క్రిస్టియన్ సెల్ అధ్యక్షులు జంగం ప్రవీణ్, క్రిస్టియన్ నాయకులు అంకమ్మరావు, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

కాశయ్యను పరామర్శించిన ఎమ్మెల్యే ఆర్కే

విశాలాంధ్ర-తాడేపల్లి : గత వారం రోజుల క్రిందట సీపీఐ నాయకులు కంచర్ల కాశయ్యకి యాక్సిడెంట్ జరిగి కాలు తొంటి భాగంలో ఏముక విరిగి ఆపరేషన్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా శనివారం మంగళగిరి ఎమ్మెల్యే ఆర్కే కొలనుకొండ గ్రామంలో గల కాశయ్య ఇంటికి వెళ్లి కాశయ్యను పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. కాశయ్యను పరామర్శించిన వారిలో సీపీఐ పట్టణ కార్యదర్శి తుడిమెల్ల వెంకటయ్య, కుంచనపల్లి వైఎస్సార్‌సీపీ నాయకులు మిర్యాల రాంబాబు, అమరా నాగయ్య, కూరపాటి సాంబిరెడ్డి ఉన్నారు.

ఆరోగ్య సమస్యలు-వాటి చికిత్సపై సదస్సు

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : ప్రపంచంలో నిమిషానికి ముగ్గురు ప్రమాదాల వలన చనిపోతున్నారని, వాటిని నివారించటానికి తాము అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నట్లు జీజీహెచ్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ కృతిక నండూరి తెలిపారు. ఈ మేరకు శనివారం స్థానిక అమరావతిరోడ్డులో ఉన్న హిందూ ఫార్మసీ కళాశాలలో 'ఫార్మసీ ప్రాక్టీస్ డిపార్ట్‌మెంట్, జాతీయ సేవా సంస్థ, అసోసియేషన్ ఆఫ్ ఓరల్ మాక్సిలో ఫేషియల్ గుంటూరు సంయుక్త ఆధ్వర్యంలో 'రోడ్డు ప్రమాదాల వలన కలిగే ఆరోగ్య సమస్యలు-వాటి చికిత్సలు'పై అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ప్రమాదాలు జరిగినపుడు వారికి చేయాల్సిన ప్రథమ చికిత్సలు గురించి పవర్ పాయింట్ ద్వారా విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం డాక్టర్ కృతిక నండూరి మాట్లాడుతూ మోటార్ సైకిల్స్, స్కూటర్స్‌పై ప్రయాణం చేస్తున్న వారు తప్పనిసరిగా ఫేస్ హెల్మెట్‌ను...అలాగే మోటార్ వెహికల్స్‌లో ప్రయాణం చేసేవారు సీట్ బెల్ట్‌ను ధరించి ట్రాఫిక్ రూల్స్‌ను పాటిస్తే ప్రమాదాలను నివారించవచ్చని తెలిపారు. కళాశాల చైర్మన్ జూపూడి రంగరాజు, కళాశాల యాజమాన్యం డాక్టర్ కృతిక నండూరిని శాలువా, మెమోంటోతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ ఎంవీ నాగభూషణం, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ కె.రవికుమార్, ఫార్మా.డి డైరెక్టర్ డాక్టర్ పి.సీతారామయ్య, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎస్ఆర్ఎంలో అంతర్జాతీయ ప్రిన్సిపాళ్ల సమ్మేళనం

విశాలాంధ్ర-మంగళగిరి : ఏపీ ఎస్ఆర్ఎం విశ్వ విద్యావిద్యాలయంలో శనివారం అంతర్జాతీయ స్థాయి ప్రిన్సిపాళ్ల సమ్మేళనం జరిగింది. 16 దేశాల నుంచి 62 మంది ప్రిన్సిపల్స్, విద్యావేత్తలు, విద్యారంగ నిపుణులు సమ్మేళనానికి విచ్చేశారు. అంతర్జాతీయంగా వివిధ విద్యా సంస్థల్లో అమల్లో ఉన్న విద్యా విధానం, బోధనా పద్ధతులపై నిపుణులు చర్చించారు. యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య మనోజ్ కుమార్ అరోరా అధ్యక్షతన జరిగిన సదస్సుకు మంగళగిరి ఎయిమ్స్ డైరెక్టర్ డాక్టర్ ముఖేష్ త్రిపాఠీ ముఖ్య అతిథిగా హాజరై సదస్సులో ప్రసంగించారు. అంతర్జాతీయ స్థాయిలో అమలవుతున్న బోధనా పద్ధతులను భారత్ అంది పుచ్చుకుని అగ్రపథాన పయనిస్తుందన్నారు. విజయవాడ స్కూల్ ఆఫ్ ప్లానింగ్ అండ్ ఆర్కిటెక్చర్ డైరెక్టర్ డాక్టర్ ఎస్ రమేష్, ఏపీ ఇన్నోవేషన్ సొసైటీ సీఈవో తెంటు అనిల్ కుమార్ గౌరవ అతిథులుగా హాజరై విలువైన సూచనలు అందజేశారు. ఈ సందర్భంగా మంగళగిరి ఎయిమ్స్, ఏపీ ఎస్ఆర్ఎం యూనివర్సిటీల మధ్య మెడికల్ రీసెర్చ్, హెల్త్‌కేర్ అంశాల్లో అవగాహన ఒప్పందం (ఎంఓయూ) జరిగింది. ఎంఓయూ పత్రాలపై ఎస్ఆర్ఎం వైస్ ఛాన్సలర్ ఆచార్య మనోజ్, ఎయిమ్స్ డైరెక్టర్ డాక్టర్ ముఖేష్ త్రిపాఠీ లు సంతకాలు చేశారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ ప్రేమకుమార్, డీన్లు డాక్టర్ రంజిత్ థాపా, డాక్టర్ మహేశ్కుమార్, డాక్టర్ మన్నాథన్, ఐఆర్ అండ్ హెచ్ఎస్ డైరెక్టర్ డాక్టర్ నాగశ్వేత పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

ఆగస్టు, 1993వ సం॥లో గుంటూరు పట్టణం, పాత గుంటూరు, అలీ నగర్ కాపుర స్తులైన కొండపల్లి వెంకటయ్య గారి కుమారుడైన కొండపల్లి అచ్చయ్య గారికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారు ఆర్.సి.నెం.1585/92ఎ ద్వారా గుంటూరుటౌన్ టి.ఎస్.నెం.932 వార్డు నెం.7, బ్లాక్ నెం.5 నందలి ప్లాట్ నెం.63ను మంజూరుచేసినది. తదనంతరం సదరు కొండపల్లి అచ్చయ్య గారు మరియు ఆయన భార్య అయిన కొండపల్లి సంజీవమ్మ గార్లు వృద్ధాప్య సమస్యలతో బాధ పడుచున్నందున వారి కోడలు అయిన కొండపల్లి కుమారి అను ఆమె వారి ఇరువురి బాగోగులు చూసుకొనుచున్నది. కావున, ఆమెపై గల ప్రేమావాత్సల్యం చేత సదరు కొండపల్లి అచ్చయ్య గారు అయనకు మంజూరుచేసిన స్థలమును వారి కోడలైన కొండపల్లి కుమారి, ఆమె కుమారులైన శ్రీనివాస్ మరియు వెంకట కళ్యాణ్ పేరిటకు ఒక స్వాధీన అగ్రిమెంటును వ్రాసి యిచ్చినారు. కానీ అప్పటి నుండి ఆమె సదరు అచ్చయ్య మరియు సంజీవమ్మ గార్ల బాగోగులు చూసుకోనందున, అచ్చయ్య గారు సదరు స్వాధీన అగ్రిమెంటు పెద్దల మనుషుల ముందు రద్దు చేయడమైనది. ఇప్పటి నుండి సదరు కొండపల్లి అచ్చయ్య గారు గుంటూరు టౌన్ టి.ఎస్.నెం.932, వార్డు నెం.7, బ్లాక్ నెం.3 నందలి ప్లాట్ నెం.63ను అమ్ముకొనుటకు పూర్తి హక్కులను కలిగియున్నారు. కావున ఇందు మూలముగా తెలియచేయునది ఏమనగా, పై తెలిపిన విషయములు గురించి ఏదైనా సందేహాలు మరియు అభ్యంతరములు ఉన్న యెడల న్యాయవాది అయిన బి. రమేష్ సెల్ నెం. 9000840043అను వారిని సంప్రదించ వలసినదిగా తెలియచేయుచున్నాము.

బి. రమేష్, న్యాయవాది, గుంటూరు.

సేవామూర్తి మదర్‌థెరీస్సా

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : సేవా మూర్తి మదర్‌థెరీస్సా అని రాష్ట్ర క్రిస్టియన్, మైనార్టీ ప్రభుత్వ సలహాదారులు డాక్టర్ ఎం.బాలస్వామి అన్నారు. భారతరత్న మదర్‌థెరీస్సా జయంతి సందర్భంగా కుగ్లర్ ఫిజియోథెరపీ కాలేజ్ ఆధ్వర్యంలో స్థానిక లక్ష్మీపురం కూడలి వద్ద ఉన్న మదర్‌థెరీస్సా విగ్రహానికి ఆయన పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బాలస్వామి మాట్లాడుతూ మదర్‌థెరీస్సా వలె సమాజంలోని బడుగు, బలహీన వర్గాల ప్రజలకు ప్రతి ఒక్కరూ సేవ చేయాలని ఆయన కోరారు. అల్బేనియా దేశంలో పుట్టిన ఆమె భారతదేశంలో అడుగుపెట్టిన నాటి నుంచి కుష్టు రోగులకు, నిర్భాగ్యులకు కోసం నిర్మల్ హృదయ అనే సంస్థను స్థాపించి సేవలు చేసిన మహోన్నతురాలు మదర్‌థెరీస్సా అని అన్నారు. ప్రపంచ వ్యాప్తంగా అన్ని దేశాలలో మదర్‌థెరీస్సా ఛారిటీ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు వెల్లడించారు. మదర్‌థెరీస్సా భారతదేశానికి వచ్చి సేవలు చేయడం మనందరి గర్వకారణమన్నారు. నోబెల్ శాంతి బహుమతి పొందిన మహోన్నతురాలు మదర్‌థెరీస్సా అని, ఇటువంటి నేపథ్యంలో ఆమె సేవా భావాలను మననం చేసుకోవాల్సిన అవశ్యకత ఎంతైనా ఉందన్నారు. మిషన్ ఫర్ పీస్ వ్యవస్థాపకులు కర్ర హనోక్ బెంజిమెన్ మాట్లాడుతూ భారతదేశపు అత్యంత పురస్కారమైన భారతరత్న అవార్డు మదర్‌థెరీస్సా పొందారని, సమాజంచే నిర్లక్ష్యం కాపాడిన వారిని...లెప్రసీ రోగుల పట్ల ప్రేమ చూపి వైద్య సేవలు చేసిన ధీనురాలన్నారు. తన జీవితాన్ని కుష్టు రోగులకు...అనాథలకు..అన్నార్తులకు అంకితం చేసిన ఉత్తమురాలు మదర్‌థెరీస్సా అని, నేటి యువత ఆమె చేసిన సేవలను ఆదర్శంగా తీసుకుని ఆమె ఆలోచన విధానాన్ని కొనసాగించాలని కోరారు. తొలుత లక్ష్మీపురం కోడలి నందు ఉన్న ఓరియంటల్ స్కూల్ నందు పిల్లలకు పండ్లు పంపిణీ చేశారు. నివాళులర్పించిన వారిలో కుగ్లర్ ఫిజియోథెరపీ కాలేజీ ప్రిన్సిపల్ వై.వెంకటేశ్వరరావు, స్కిల్ డెవలప్‌మెంట్ అధికారి (ఎంప్లాయిస్ జేఏసీ) టి. అశోక్, జిల్లా రెవెన్యూ అసోసియేషన్ అధ్యక్షులు కిరణ్, సముద్రాల కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

'మణికంఠ స్కానింగ్ సెంటర్' ప్రారంభం

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : గుజ్జనగుండ్ల సెంటర్‌లో కన్సల్టెంట్ అండ్ రేడియాలజిస్ట్ డాక్టర్ మణికంఠ కొసన ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 'మణికంఠ స్కానింగ్ సెంటర్'ను ప్రజా వైద్యశాల అధినేత, సీనియర్ జనరల్ సర్జన్ డాక్టర్ నిమ్మల శేషయ్య శనివారం ప్రారంబించారు. ఈ సందర్భంగా డాక్టర్ శేషయ్య మాట్లాడుతూ గుజనగుండ్ల సెంటర్లో సామాన్య ప్రజలకు అందుబాటు ధరల్లో మంచి స్కానింగ్ సెంటర్‌ను అందుబాటులోకి తేవడం చాలా సంతోషంగా ఉందన్నారు. నేడు గుంటూరులో చాలా స్కానింగ్ సెంటర్‌లో ఉన్నా.. నేడు ప్రజల అవసరాలకు అనుగుణంగా అత్యంత నిపుణులైన స్కానింగ్ డాక్టర్లు గుంటూరుకు రావాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. గతంలో వైద్యం సేవా భావంతో చేసే వారని, కానీ నేడు విచ్చల విడిగా కార్పొరేట్ హాస్పిటల్స్ వచ్చిన తర్వాత వైద్యాన్ని వ్యాపార రంగంగా మార్చారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. డాక్టర్ మణికంఠ నెలకొల్పిన స్కానింగ్ సెంటర్ దినదినాభివృద్ధి చెందుతూ త్వరలో ఒక సిటీ స్కాన్‌గా..ఎమ్మారై స్కాన్ సెంటర్‌గా...మంచి డయాగ్నోస్టిక్ సెంటర్‌గా ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. అనంతరం జీజీహెచ్ మాజీ సూపరింటెండెంట్ డాక్టర్ ప్రభావతి మాట్లాడుతూ నేడు స్కానింగ్ సెంటర్లకు చాలా ప్రాముఖ్యత ఉందని, ఎర్లీ డిటెక్షన్ అనేది చాలా ముఖ్యమన్నారు. లివర్, గాల్ బ్లాడర్, పాంక్రియాస్ విషయంలో స్క్రీనింగ్ ప్రొసీజర్‌లో స్కాన్ అనేది చాలా అవసరమన్నారు. అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ కాలంలో వితౌట్ స్కాన్ ట్రీట్‌మెంట్ కుదరని నేపథ్యంలో స్కాన్ ప్రాముఖ్యత చాలా ఉంటుందన్నారు. మణికంఠ స్కానింగ్ సెంటర్ అధినేత, రేడియాలజిస్ట్ డాక్టర్ మణికంఠ కొసన మాట్లాడుతూ మారుమూల ప్రాంతాల్లో ప్రజలకు స్కానింగ్ ప్రాముఖ్యత తెలియజేయాలని ఉద్దేశంతో గుజ్జనగుండ్ల సెంటర్లో స్టాండింగ్ సెంటర్‌ను పెట్టినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నిహారిక, డాక్టర్ శివశంకర్, శ్రేయోభిలాషులు పాల్గొన్నారు

విద్యతోనే ఉజ్వల భవిష్యత్

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : విద్యతోనే యువతకు ఉజ్వల భవిష్యత్ ఉంటుందని బొందలపాటి మార్కెటింగ్ ప్రైవేట్ లిమిటెడ్ చైర్మన్ బొందలపాటి వేంకట ఫణికుమార్ తెలిపారు. విద్య అనేది సమగ్ర మనో వికాసానికి బాటలు వేస్తుందని, తద్వార ఏ రంగంలోనైనా రాణించవచ్చని పేర్కొన్నారు. సమాజ వికాసానికి విద్య వజ్రాయుధం లాంటిదని, ఈ నేపథ్యంలో ప్రతి ఒక్కరూ చదువుకుని దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. బొందలపాటి మార్కెటింగ్ ప్రైవేట్ లిమిటెడ్ 33వ వార్షికోత్సవం సందర్భంగా ప్రతిభ గల 60మంది పేద విద్యార్థులకు ఉపకార వేతనాలు శనివారం అందజేశారు. ఈ సందర్భంగా ఫణికుమార్ మాట్లాడుతూ విద్యకు పేదరికం అడ్డుకారాదని ప్రతి సంవత్సరం అర్హత కలిగిన పేద విద్యార్థులకు ఉపకార వేతనాలు అందజేస్తున్నట్లు చెప్పారు. విద్యా రంగాన్ని ప్రోత్సహించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. మంచి స్నేహం సేవా భావాన్ని నేర్పిస్తుందన్నారు.

విశాలాంధ్ర పల్నాడు జిల్లా

నూతన బైక్ ఆవిష్కరణ

విశాలాంధ్ర-సత్తెనపల్లి : స్థానిక హోండా షోరూంలో శనివారం హోండా స్పెండర్ బైక్‌ను గుంటూరు ప్రభుత్వ వైద్యశాల సీనియర్ వైద్యులు రజనీకాంత్ శనివారం ఆవిష్కరిం చారు. ఈ సందర్భంగా షోరూం అధినేత రాంబాబు మాట్లాడుతూ ఆధునిక సౌకర్యాలతో నూతన టెక్నాలజీతో బైక్ రూపొందిందన్నారు. కార్లకు ఉండే టెక్నాలజీ స్పెండర్‌లో ఉన్నాయన్నారు. సత్తెనపల్లి బైపాస్ రోడ్‌లో వాహనాలు అందుబాటులో ఉన్నాయని, ట్రైయల్ కొరకు వాహనదారులకు అవకాశం ఉన్నదని అధిక మైలేజి ఇస్తుందన్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో మోదుగుల వెంకటేశ్వర్లు సిబ్బంది పాల్గొన్నారు.

అమ్మవారికి నల్లపాటి రాము పూజలు

విశాలాంధ్ర-రొంపిచర్ల : మండల కేంద్రమైన రొంపిచర్లలో శనివారం టీడీపీ రాష్ట్ర కార్యదర్శి నల్లపాటి రామచంద్ర ప్రసాద్ (రాము) పర్యటించారు. గ్రామానికి విచ్చేసిన రాముకు టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు. స్థానిక రాజుల బజారులో గల శ్రీ నీలంపాటి లక్ష్మీ అమ్మవారి పుట్టను సందర్శించి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అక్కడ అమ్మవారి ఆలయ నిర్మాణ పనులు జరుగుతున్నాయి. అమ్మ వారి ఆలయ నిర్మాణానికి రూ.50 వేలు విరాళాన్ని ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులకు అందజేశారు. రాముకు వారు కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో గుడి అభివృద్ధికి తమ వంతుగా సహకరిస్తానని రాము అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ ఉపాధ్యక్షుడు సరికొండ తిమ్మరాజు, టీడీపీ మండల నాయకులు పులుకూరి జగ్గయ్య, మందలపు మధుసూధనరావు, మాదినీడి అంజయ్య, కోనేటి నరసింహారావు, కల్లి మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బదలాయింపు భూమి పరిశీలన

విశాలాంధ్ర-దుర్గి : మండల పరిధిలోని రాజానగర్ సమీ పంలోని రెవిన్యూ భూమిని శనివారం జిల్లా అటవీశాఖ అధికారి.ఎస్.రామచంద్రరావు పరిశీలించారు. భూమి అను వుగానే ఉందన్నారు. మంగళగిరి సమీపంలో ఏయిమ్స్ హాస్పిటల్ నిర్మాణానికి ఫారెస్ట్ భూమిని తీసుకున్నారు. దీనికి ప్రత్యామ్నాయంగా ఫారెస్ట్ శాఖకు భూమిని ఇచ్చేందుకు ఒప్పందం కుదిరింది. దీనిలో భాగంగా నిదానంపా డులో ఉన్న భూమిని సర్వేయర్ వై.రఘుపతి ఫారెస్ట్ అధికారులకు భూమిని చూపించారు. ఈకార్యక్రమంలో ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్. వెంకయ్య, బీట్ ఆఫీసర్. వెంకయ్య, సర్వే అసిస్టెంట్ లక్ష్మీ నారాయణ, ఫారెస్ట్ సిబ్బంది పాల్గొన్నారు.

గ్రామాల్లో సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర-దుర్గి : మండల పరిధిలోని ఆత్మకూరు, పోలే పల్లి, తేరాల గ్రామాలలో శని వారం మాచర్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జ్ యరమల రామచంద్రారెడ్డి పర్యటించారు. గ్రామాలలో ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకున్నారు. ముఖ్యంగా మహబూబ్ నగర్ కాలనీ, తెరల-గ్రామాల్లో తాగునీటి సమస్య తీవ్రంగా ఉన్నదని, వెంటనే పరిష్కరించాలని అధికారులను కోరారు. దాదాపు 500 కుటుంబాలను కలిసి రాహుల్ గాంధీ సందేశాన్ని చేరవేశారు. ఎస్సీ సెల్ కొమ్ము కోటేశ్వరరావు, బీసీ సెల్ వంగపటి నాగరాజు, దొడ్డా శ్రీను, దుర్గి మండల అధ్యక్షుడు చిమాటా వెంకటేశ్వర్లు, దేశం ఆదిరెడ్డి పాల్గొన్నారు. .

మదర్ థెరిస్సా జయంతి

విశాలాంధ్ర-వినుకొండ: అఖిల్ కలామ్ థెరీసా సేవా సొసైటీ ఆధ్వర్యంలో మదర్ థెరీస్సా జయంతి వేడుకలు నిర్మల హైస్కూల్‌లో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధి, సేవా సొసైటి ఫౌండర్ శ్రీమతి చందోలు నాగవాణి మాట్లాడుతూ, మథర్ థెరిస్సా సమాజానికీ చేసిన సేవలు మరువరానివి , ఎందుకంటే వివాహం కూడా చేసుకోకుండా. తన జీవితాన్ని, పేద ప్రజలకు, అంకితం చేసుకుని అనేక సేవా కార్యక్రమాలు చేశారు. కలకత్తా లో ఉన్న మురికి వాడలలో నిరు పేదలకు సహాయం చేయుట,దిక్కులేని వారిని ఆదరించి, రోగులకు సేవలు చేసి, అనేకులకు అమ్మ ఐయ్యారు, నిర్మల హృదయ్ అనే సంస్థ ను స్థాపించి, నిరాశ్రయులకు ఆశ్రయాన్ని కల్పించారు.., అని తెలియచేశారు. ఆమెను ఆదర్శంగా తీసుకుని మదర్ థెరిస్సా గారు చేసిన సేవలు లో కొందరికి ఐనా సేవలు అందించే ఉద్దేశంతో, తన తమ్ముడు డాక్టర్ చందోలు నాగేంద్రబాబు (జమైకా) మరియు మా కుటుంబ సభ్యులు సహకారంతో అనేక నిరుపేదలు ఉన్న కాలనీలలో ఉచితంగా ట్యూషన్స్ నిర్వహిస్తున్నామని, పేదలకు ఆరోగ్యం విషయంలో తగిన వ్యక్తిగత శ్రద్ధ వహిస్తున్నామని ఆమె తెలియజేశారు. సిస్టర్ సిద్ధార్థి, సిస్టర్ కాస్పర్, ఉపాధ్యాయునిలు, విద్యార్థులు పాల్గొన్నారు.

జిల్లాలో సీపీఐ బస్సు యాత్ర జయప్రదం చేయాలి

విశాలాంధ్ర-నరసరావుపేట: దేశాన్ని కాపాడండి - రాష్ట్రాన్ని రక్షించండి... అనే నినాదంతో సీపీఐ ఆధ్వ ర్యంలో ఈనెల 17వ తేదీన విశాఖపట్నంలో చేపట్టిన బస్సు యాత్ర ఆదివారం పల్నాడు జిల్లాకు చేరుకుం టుందని అన్ని వర్గాల ప్రజలు పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున ఈ బస్సు యాత్రలో పాల్గొని జయప్రదం చేయాలని జిల్లా సీపీఐ సహాయ కార్యదర్శి కాసా రాంబాబు పిలుపునిచ్చారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజలను చైతన్యపరిచేందుకు, ప్రజా సమస్యలపై పోరాటాలకు సిద్ధం చేసేందుకు సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ కే రామకృష్ణ ఆధ్వర్యంలో చేపట్టిన ఈ బస్సు యాత్రలో జాతీయ నాయకులు నారాయణ, రాష్ట్ర సహాయ కార్య దర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావుతో పాటు పలువురు నాయకులు పాల్గొంటారని అన్నారు. సరిహద్దులోని సాతులూరు వద్ద బస్సు యాత్రకు ఘన స్వాగతం చెప్పేందుకు ఏర్పాట్లు చేశామన్నారు. బస్సు యాత్ర సందర్భంగా నరసరావుపేటలో భారీ ర్యాలీ నిర్వహి స్తున్నట్లు కసా రాంబాబు అన్నారు. వృద్ధులకు, దివ్యాంగులకు, ఒంటరి మహిళలకు ప్రభుత్వం అందజేస్తున్న సామాజిక పెన్షన్లను పెరుగుతున్న ధరలకు అనుగుణంగా పెంచాలని కోరుతూ పట్ట ణంలోని జమిందార్ ఫంక్షన్ హాల్‌లో వివిధ రాజ కీయ పార్టీలు, ప్రజా సంఘాలు, పెన్షనర్లు, సామాజి కవేత్తలతో ముఖాముఖి కార్యక్రమాన్ని నిర్వహిస్తామన్నా రు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనాలని కాసారం బాబు పిలుపునిచ్చారు. బస్సు యాత్రను జయప్రదం చేయాలని కోరుతూ ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి బైరాపట్నం రామకృష్ణ, పార్టీ శ్రేణులు పట్టణంలో ప్రచార జాత నిర్వహించారు.

బస్సు యాత్ర గోడపత్రికల ఆవిష్కరణ

విశాలాంధ్ర-రొంపిచర్ల : స్థానిక చెరువుకట్ట సెంటర్లో శనివారం సీపీఐ ఆధ్వర్యంలో ఈ నెల 27న నరసరావ ుపేటకు రానున్న బస్సు యాత్రను జయప్రదం చేయా లంటూ ఆంధ్రప్రదేశ్ ప్రజా నాట్యమండలి ఆధ్వర్యంలో ప్రచారజాతా కార్యక్రమం జరిగింది. సీపీఐ నరసరా వుపేట ఏరియా కార్యదర్శి చక్రవరం సత్యనారాయణ రాజు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా సీపీఐ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బస్సుయాత్ర ఈ నెల 27న నరసరావుపేటకు వస్తుందన్నారు. ఈ సందర్భంగా నరసరావుపేటలో బహిరంగ సభ జరుగుతుందని, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకుష్ణ, రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు, రాష్ట్ర నాయకులు పాల్గొంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఆంధ్రప్రదేశ్ ప్రజా నాట్యమండలి జిల్లా ప్రధాన కార్యదర్శి భైరాపట్నం రామకృష్ణ మాట్లాడుతూ సీపీఐ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బస్సుయాత్రను జయప్రదం చేయాలని కోరారు. ఈ సందర్భంగా ప్రజానాట్యమండలి కళాకారులు ఆలపించిన గేయాలు ఆకట్టుకున్నాయి. అనంతరం సీపీఐ బస్సుయాత్ర వాల్ పోస్టర్లను ఆవిష్కరిం చారు. కార్యక్రమంలో సీపీఐ మండల నాయకులు తానం మత్తయ్య, ముప్పూరి మధుసూదనరావు, తిమ్మరాజు, ప్రజా నాట్యమండలి కళాకారులు షేక్ చిన జాన్‌సైదా, సీహెచ్ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

విశాలాంధ్ర-ఈపూరు : ప్రభుత్వ వైద్యాశాలకు వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని వినుకొండ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు అన్నారు. మండల కేంద్రమైన ఈపూరు ఆరోగ్య కేంద్రంలో రూ. 6కోట్లతో నిర్మాణం జరుగుతున్న ఆసుపత్రి నూతన భవనాన్ని శనివారం ఎమ్మెల్యే బొల్లా పరిశీలించారు. భవన నిర్మాణంతో పాటు రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించడానికి అవసరమైన వివిధ రకాల వైద్య పరికరాలు, ల్యాబ్‌లో అన్నీ పరీక్షలకు అవసరమైన వైద్య పరికరాలు, మిషనరీలను తీసుకురావడం జరుగుతుందన్నారు. అలాగే గత ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేసిన వైద్య సేవలను సీఎం జగన్ నాడు-నేడు కార్యక్రమంలో ప్రజలకు ఆర్థిక ఇబ్బందులు లేకుండా మెరుగైన వైద్య సేవలు అందించడానికి నూతన భవనాలను నిర్మిస్తున్నారని, పరిసర గ్రామాల ప్రజలు ఆర్థిక ఇబ్బందులు పడకుండా ప్రభుత్వం నిర్మిస్తున్న వైద్యశాలను ఉపయోగించుకొని ఆరోగ్యంగా ఉండాలన్నారు. డాక్టర్లు రోగులకు వీలైనంత వైద్య సేవలు అందిస్తూ మంచి గుర్తింపు తెచ్చుకోవాలని, ఏమైనా సమస్యలు, ఇబ్బందులు ఉంటే వాటిని తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తానన్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఆసుపత్రిలో కొన్ని నెలల నుండి ఎక్స్‌రే ప్లాంట్, సీపీఓ పని చేయడం లేదని ఆయన దృష్టికి తీసుకురాగా ప్లాంటును వెంటనే అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికారులకు ఫోన్‌లో ఆదేశాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట మండల వైసిపి నాయకులు, వైద్యాధికారులు వైద్య సిబ్బంది తదితరులు ఉన్నారు.

పంట కోత ప్రయోగాలపై శిక్షణ

విశాలాంధ్ర-నూజెండ్ల : మండల కేంద్రమైన నూజెండ్ల రైతు భరోసా కేంద్రంలో మండల వ్యవసాయ అధికారిణి షేక్ సుగుణా బేగం గ్రామ వ్యవసాయ, ఉద్యాన సహాయకులుకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ప్రతి రైతు భరోసా కేంద్రం పరిధిలో వైఎస్సార్ ఉచిత పంటల బీమా, ప్రధానమంత్రి ఫసల్ భీమా యోజన పథకం(పీఎంఎఫ్‌బీవై) క్రింద పంట కోత ప్రయోగాలు చేపట్టాలని సూచించారు. ఖరీఫ్ సీజన్‌లో వరి పంటను గ్రామ యూనిట్‌గా ఎంపిక చేసి పంట కోత ప్రయోగలు చేపట్టడం జరుగుతుందన్నారు. పంట కోత ప్రయోగలు వలన వచ్చిన దిగుబడి ఆధారంగా వైఎస్సార్ ఉచిత పంటల బీమా పథకం అమలు పరచడం జరుగుతుందన్నారు. ప్రతి పంట కోత ప్రయోగాలపై ఉన్నతాధికారుల పర్యవేక్షణ ఉంటుందన్నారు. అనంతరం ఇన్‌ఛార్జ్ సహాయ గణాంక అధికారి (ఏయస్ ఓ) కే.నాగశ్రీనివాసరావు మాట్లాడుతూ పంట కోత ప్రయోగలు చేయటానికి ప్లాట్ ఎంపిక, సర్వే-సబ్ డివిజన్ నెంబరు ఎలా ఎంపిక చేయాలి, రాండం నెంబరుతో ఎలా సరిచూడలో తదితర అంశాలుపై శిక్షణా ఇచ్చారు. పంట కోత ప్రయోగాలుకి సంబంధించిన ఫారం-1, ఫారం-2 నిర్ణత సమయంలోనే జిల్లా కార్యాలయంకి పంపాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ ఎల్.ఎలీషా, గ్రామ వ్యవసాయ, ఉద్యాన సహాయకుల సిబ్బంది పాల్గొన్నారు.

పేద కుటుంబానికి సహాయం

విశాలాంధ్ర-మంగళ గిరి : విజయ హెల్త్ కేర్ ట్రస్ట్ బీసీ సంక్షేమ సంఘం సంయుక్త ఆధ్వ ర్యంలో మంగళగిరి కరివేపాకు బజారు లోని నిస్సహాయ స్థితిలో ఉన్న ఒక కుటుంబానికి నిత్యావ సర సరుకులు గ్యాస్ బండ గ్యాస్ పొయ్యి అంతేకాకుండా వారి జీవనోపాధి నిమి త్తం ఉద్యోగాన్ని కూడా ఏర్పాటు చేసి వారి కుటుంబానికి బీ.సీ సంక్షేమ సంఘం మరియు విజయ హెల్త్ కేర్ ట్రస్ట్ అండగా నిలబడడం జరిగినది.ఈ కార్యక్రమానికి బీసీ సంక్షేమ సంఘం గుంటూరు జిల్లా అధ్యక్షులు పారేపల్లి మహేష్ , విజయ హెల్త్ కేర్ ట్రస్ట్ ఫౌండర్ అండ్ సీ.ఈ.వో కాగితాల స్వాతి గౌడ్ ,నియోజకవర్గ జాయింట్ సెక్రెటరీ తిరువీధుల కిరణ్, దుగ్గిరాల మండల అధ్యక్షురాలు మాదు నాగదుర్గ, మంగళగిరి పట్టణ అధ్యక్షులు మంద్రు సత్యనారాయణ, మధు వెంకటేశ్వ రరావు , నాగబాబు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

విద్యుత్‌శాఖ అధికారులపై ఎంపీపీ ఆగ్రహం

విశాలాంధ్ర-నూజెండ్ల : అధికా రులు, ప్రజా ప్రతినిధులు సమన్వ యంతో పని చేసి గ్రామాల్లో జరు గుతున్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఎంపీపీ మేడం జయరామిరెడ్డి అన్నారు. ఈ సమావేశంలో గ్రామాల్లోని సమ స్యలు, అభివృద్ధిపై చర్చించేం దుకు అవకాశమున్నా కొన్ని శాఖల అధికారులు గైర్హాజరయ్యారు. మండల సర్వసభ్య సమావేశం శనివారం ఎంపీపీ మేడం జయరామిరెడ్డి అధ్యక్షతన నిర్వహించారు.ఈ సమావేశంలో పలువురు ప్రజాప్రతినిధులు సమస్యలపై ఏకరువు పెట్టారు. పలు శాఖలకు చెందిన అధికారులను సమస్యలపై ప్రజాప్రతినిధులు నిలదీశారు. ముందుగా గ్రామాల్లో విద్యుత్తు సమస్యలు పరిష్కరించేవారు లేరని పలు గ్రామాల సర్పంచ్లు, ఎంపిటిసి సభ్యులు వాపోయారు. సమస్యను లేవనెత్తగా ఆశాఖ అధికారి రాకపోవడంతో ఎంపిపి ఆగ్రహం వ్యక్తం చేస్తూ సమావేశం హాజరుకాని వివిధ శాఖ అధికారులకు సంజాయిషీ నోటీసు పంపాలని ఎంపీడీవోకు సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీవో టి. వీరభద్రాచారి, తహ సిల్దారు మధుబాబు, ఈఓపిఆర్డి రవికుమార్, నూజెండ్ల సొసైటీ చైర్మన్ పొట్లపల్లి పిచ్చిరెడ్డి, వ్యవసాయ శాఖ అధికారి షేక్ సుగుణబేగం, ఏపీఓ కట్టా నాగేశ్వరరావు, డిప్యూటీ తహసిల్దార్ అర్జున్ నాయక్, వైద్యాధికారి పుష్పేంద్ర కుమార్, ఆయుష్ వైద్య అధికారి ఆర్.శ్రీనివాస్, వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు జడ్డారామయ్య మండల రిసోర్స్ కోఆర్డినేటర్ కంచర్ల సుబ్బరామయ్య, వివిధ శాఖ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు

సంక్షేమ నిధి నుంచి రూ.669 కోట్లు దారిమళ్లింపు

విశాలాంధ్ర-సత్తెనపల్లి : పల్నాడు జిల్లా భవన నిర్మాణ కార్మిక సంఘ అధ్యక్షులు అవ్వారు ప్రసాదరావు, సత్తెనపల్లి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జ్ కన్నా లక్ష్మీనారాయణను శనివారం కలసి వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా కన్నా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ నిధి నుండి ముఖ్యమంత్రి జగన్ రూ.669కోట్లు ఇతర పథకాలకు దారి మళ్లించారని దుయ్యబట్టారు. ప్రతి నిర్మాణం నుండి కార్మికుల సంక్షేమం కొరకు 1శాతం రుసుం వసూలు చేసి సంక్షేమ నిధికి జమ చేస్తారన్నారు. ఈ నిధిని కార్మికుల వైద్య ఖర్చులకు, పిల్లల చదువులకు, పిల్లల పెళ్లిల్లకు, లేదా ఎవరైనా కార్మికుడు మరణిస్తే వారి కుటుంబాలకు ఆర్థిక సహాయం చేయాలన్నారు. కానీ వైసీపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సంక్షేమ నిధిని దారి మళ్లించి కార్మికుల పొట్టకొట్టారని విమర్శించారు. కరోనా సమయంలో ప్రతి కార్మికునికి రూ.10వేలు ఇస్తానని వాగ్దానం చేసి ఇవ్వకుండా ఎంతోమంది కార్మికుల ఆర్థిక మరణానికి కారణమైన ముఖ్యమంత్రి జగన్ అని అన్నారు. కన్నాను కలసిన వారిలో పల్నాడు జిల్లా కార్మిక సంఘ సహాయ కార్యదర్శి కోట ఆంజనేయులు, పట్టణ కార్యదర్శి దోకిన పాపారావు, సత్తెనపల్లి డివిజన్ కార్యదర్శి నూర్ భాషా సైదులు పాల్గొన్నారు.

31న విగ్రహా ప్రతిష్ఠ మహోత్సవం

విశాలాంధ్ర-వినుకొండ: స్థానిక ఏనుగుపాలెం రోడ్డులో ఉన్న శ్రీ పోతురాజు స్వామి సహిత వినుకొండ అంకాలమ్మ తల్లి నూతన విగ్రహ ప్రతిష్ఠ దేవస్థానం పున ప్రతిష్ఠ కుంభాభిషేక మహోత్సవం ఇనెల 31వ తేదీన జరువుతునట్లు ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు తెలిపారు. ప్రతిష్ట లో భాగంగా 27 వ తేదీ నుండి 31 ప్రతిష్ట వరకు ఆలయ ఆవరణలో ఏర్పాటు చేసిన యోగశాలలో పూజ కార్యక్రమాలు జరుగుతాయని కమిటీ సభ్యులు పేర్కొన్నారు. జరుగుతున్న ఈ పూకు కార్యక్రమాలకు, ప్రతిష్ట కార్యక్రమానికి సంబంధించి 27వ తారీఖు నాడు ఆదివారం ఉదయం 8 గంటల 30 నిమిషాలకు గంగానయమున గణపతి పూజ యాగశాల ప్రవేశము కలశ స్థాపన 28 తారీకు నాడు సోమవారం 7:30 నిమిషాలకు పాతకాల పూజ క్షీరాధివాసము దీక్ష హెూమములు వాస్తు హెూమములు 29 మంగళవారం 8:30 నిమిషాలకు గ్రామోత్సవము చండీ హెూమములు శ్రీ సూక్తి పురుష సూక్త మూల మంత్ర హెూమములు 30 తారీకు బుధవారం పారాయణములు దీక్షా హెూమములు మూల మంత్ర హెూమములు 31 గురువారం ఉదయం 2:30 నుండి 8 గంటల వరకు పూర్ణాహుతి జరుగును యంత్ర ప్రతిష్ట విగ్రహ ప్రతిష్ట మంత్రములు నిర్వహిస్తున్నట్టు ఆలయ కమిటీ తెలిపారు నియోజకవర్గ భక్తాదులు పై దైవ కార్యక్రమములో పాల్గొని శ్రీ వినుకొండ అంకాలమ్మ పోతురాజు స్వామివార్ల ప్రేమ అనురాగాలకు పాత్రులగుదురని కోరారు అలానే 31 వ తారీకు ఉదయం 11 గంటల నుండి భారీ అన్నదాన కార్యక్రమం కలలోని తెలిపారు.

విశాలాంధ్ర-అమరావతి: 'రాష్ట్రాన్ని రక్షించండి దేశాన్ని కాపాడండి' అనే నినాదంతో ఈ నెల 17వ తేదీ విశాఖ నగరంలో ప్రారంభమైన సిపిఐ ప్రచార జాత బస్సు యాత్ర ఈ నెల 27వ తేదీ మధ్యాహ్నం రెండు గంటలకు నరసరావుపేట, సాతులూరు రానున్నదని బస్సు యాత్ర కార్యక్రమాన్ని జయప్రదం చేసేందుకు పరిసిర ప్రాంత యువతి యువకులు, మేధావులు, కార్మికులు, కర్షకులు, కళాకారులు యావన్మంది ప్రజానీకం పాల్గొని జయప్రదం చేయాలని ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి బైరాపట్నం రామకృష్ణ పిలుపునిచ్చారు. బస్సుయాత్ర విజయవంతం కోరుతూ శనివారం ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. నరసరావుపేటలోలోని జమిందార్ ఫంక్షన్ హాల్ వద్ద మధ్యాహ్నం మూడు గంటలకు సామాజిక పెన్షన్ రూ.6వేలు, వృద్ధులు, వికలాంగులు, కళాకారుల పెన్షన్ రూ.7వేలు ఇవ్వాలని పెన్షన్‌దారులతో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, రాష్ట్ర సహాయ కార్యదర్శి కామ్రేడ్ కే రామకృష్ణ, ముప్పాళ్ళ నాగేశ్వరావు ఆధ్వర్యంలో ముఖాముఖి కార్యక్రమాన్ని నిర్వహించనున్నారని తెలియజేశారు. పెన్షన్‌దారులు సమావేశంలో పాల్గొనాలని కోరారు. అనంతరం వినకొండలో జరిగే బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో సీపీఐ, ప్రజానాట్యమండలి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

మదర్ థెరిసా దైవసమానురాలు : కలెక్టర్

విశాలాంధ్ర-నరసరా వుపేట: ప్రపంచ దేశా లు మధర్ తెరిస్సా సేవలను గుర్తిం చాయని అందుకే పోప్ ఆమెకు దేవు నితో సమానమైన సెయింట్ హెూదా కల్పించారని జిల్లా కలెక్టర్ శవ శంకర్ లోతేటి పేర్కొన్నారు. సెయింట్ మధర తెరిస్సా 113వ జయంతి సందర్భంగా పల్నాడు బస్టాండ్ సెంటర్ లోని మదర్ థెరీసా విగ్రహానికి జిల్లా కలెక్టర్ శివ శంకర్ పూలమాలలు వేసి ఘన నివాళిలు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎక్కడో యూరప్ లోని యుగస్లేవియా లో పుట్టి డార్జిలింగ్లో శిక్షణ పొంది కోల్ కత్తా లో పలు ఆశ్రమాలు (నిర్మల్ హృదయ) ఏర్పాటు చేసి అభాగ్యులకు, కుష్టు రోగులకు నిస్వార్థ సేవలు అందించారాన్నారు. ఆమె సేవలు, భావాలు తరువాతి తరాల వారికి ఆదర్శప్రాయం అన్నారు. తాను చదువుకొనే రోజులలో 2,3 పేజీలు మదర్ తెరిస్సా గురిచి ఉండేవని గుర్తుచేసుకోన్నారు. ఇప్పటికి ఆమె స్థాపించిన సంస్థలు అభాగ్యులకు, కుష్టు రోగులకు సేవలు అందిస్తున్నాయన్నారు. ఆమె సేవాలు, త్యాగనిరతి నేటి పిల్లలు అలవరచుకోవలన్నారు. సెయింట్ హెూదాను కల్పించి దేవునితో సమంగా నిలిపారన్నారు. ఈ కార్యక్రమములో పలు స్కూల్ విద్యార్థులు, వివిధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

గిరిజనుల సంక్షేమం డొల్లా

విశాలాంధ్ర-చిలకలూరిపేట: గిరిజనుల అభివృద్ధికి బాటలు వేస్తున్నామని, గిరిజనుల సంక్షేమానికి కట్టుబడి ఉంటామని విజ యనగరం జిల్లా మెంటాడ మండలం పెద మేడపల్లి పల్లి వద్ద గిరిజన విశ్వవిద్యాలయ నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమంలో సీఎం జగన్మోహన్ రెడ్డి మాట్లాడడం సిగ్గుచేటు అని ఏపీ గిరిజన సంఘాల ఐక్య వేదిక కన్వీనర్ బి శ్రీనునాయక్ విమర్శించారు. శనివారం సంస్థ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో విద్య, వైద్య ఉపాధి రంగాల్లో అభివృద్ధి చేశామని చెప్పడం ఎంతవరకు సమంజసం అని పలు ప్రశ్నలు సంధించారు. గిరిజన గురుకులాల్లో ఉపాధ్యాయులు నియమించడంలో, గ్రామీణ ప్రాంతాల్లో గిరిజనులకు వైద్యం కల్పించడంలోను, కార్పొరేషన్ ద్వారా రుణాలు ఇవ్వడంలో విఫలమయ్యారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏ విధంగా గిరిజనులు అభివృద్ధి చెందారని నాయక్ పేర్కొన్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లాలో మౌలిక సదుపాయాలు లేక గిరిజన ప్రజలు అనేక అవస్థలు ఎదుర్కొంటున్నారన్నారు. ఎన్నికలు దగ్గర పడుతున్న సమయంలో గిరిజన విశ్వవిద్యాలయానికి శంకుస్థాపన చేసి చేతులు దులుపుకునే ప్రయత్నం చేస్తున్నారన్నారు. నిజంగా గిరిజనుల మీద ప్రేమ ఉంటే నాలుగేళ్లు ఏం చేశారన్నారు. రానున్న ఎన్నికల్లో ఓట్ల కోసమని చాలా స్పష్టంగా అర్థం అవుతుందన్నారు. కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు బి చిన్న నాయక్, అధ్యక్షులు పాలపర్తి శ్రీనివాసరావు, విద్యార్థి కన్వీనర్ కె. వాగ్యా నాయక్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

హెల్ప్ ఫౌండేషన్ సేవలు అభినందనీయం

విశాలాంధ్ర-రెంట చింతల : శాంతి, దయ, సంతోషాలకు ప్రతిరూపమైన మదర్ థెరిస్సా దీనుల పాలిట దేవతగా నిలిచారని ఎంపీపీ దాసరి చౌడేశ్వరి అన్నారు. శనివారం స్థానిక ఏపీ గిరిజన సంక్షేమ పాఠశాలలో హెల్ప్ ఫౌండేషన్ (సత్తెనపల్లి) వారి ఆధ్వర్యంలో మాతృ మూర్తి మదర్ థెరిస్సా 113వ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా మదర్ థెరిస్సా చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించి కేక్ కట్ చేసి జయంతి వేడుకలు నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ ప్రపంచంలోని పేద బలహీన ప్రజల కోసం తన జీవితకాలం అంకితం చేసిన త్యాగశీలి మదర్ థెరిస్సా అని అన్నారు. హెల్ప్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కంచర్ల బుల్లిబాబు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి మదర్‌థెరిస్సాను ఆదర్శంగా తీసుకొని సమయాన్ని సద్వినియోగం చేసుకుంటూ జీవితంలో ఉన్నతంగా ఎదగాలన్నారు. అనంతరం పదో తరగతి విద్యార్థులకు విద్యా సామాగ్రిని పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ మోహన్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

సంక్షేమానికి మారుపేరు జగనన్న : మంత్రి

విశాలాంధ్ర-యడ్లపాడు: సంక్షేమానికి మారుపేరు జగనన్న పరిపా లనని, జగనన్న పాలన దేశానికి ఆదర్శం అని రాష్ట్ర సాంఘిక శాఖ మాత్యులు మేరుగ నాగార్జున కొనియాడారు. ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థకు చెందిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకులం (బాలుర) నూతన భవన సముదాయంలోని పాఠశాల భవనాన్ని మంత్రి శనివారం ప్రారంభించారు. యడ్లపాడు మండలం వంకాయలపాడు పంచాయతీ శివారు బోయపాలెం గ్రామ సమీపంలోని కొండవీడు వెళ్లే మార్గంలో సామాజిక అటవీ శాఖ కు చెందిన భూముల సమీపంలో 21.75 కోట్ల రూపాయలతో నిర్మించిన భవన సముదాయాన్ని శనివారం ప్రారంభించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి వచ్చిన తరువాత పల్నాడు జిల్లాలో ఇది రెండవది అని, గతంలో సత్తెనపల్లిలో ఒక భవనాన్ని ప్రారంభించానని వివరించారు. చంద్రబాబు హయాంలో ఎక్కడా ఇటువంటి పక్కా భవనాలు లేవని గుర్తు చేశారు. ఇదే సభలో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి విడదల రజిని హాస్టల్ భవనాన్నీ ప్రారంభించారు. రజిని మాట్లాడుతూ ఈ పాఠశాలను 2015లో పేరుకే ప్రారంభించి వదిలివేశారని విమర్శించారు. గత పాలకుల వైఫల్యం కారణంగా ఇక్కడి విద్యార్థులు భవనాలు లేక చిలకలూరిపేట లోని స్వచ్ఛంద సంస్థ ఏఎంజికి చెందిన అద్దె భవనాల్లో చదువు కొనసాగించారని వివరించారు. పరిస్థితి ని ముఖ్యమంత్రి జగనన్న దృష్టికి తీసికెళ్లి నిధులు మంజూరు చేయించి అత్యంత ఆధునిక వసతుల తో భవనాల నిర్మాణాలను పూర్తి చేశామన్నారు. కార్యక్రమంలో ఏపీ సాంఘిక సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ జి జయలక్ష్మి, కార్యదర్శి ఆర్ పావన మూర్తి, గురుకుల విద్యాలయాల సంస్థ ఉమ్మడి గుంటూరు జిల్లా కోఆర్డినేటర్ కె పద్మజ, పల్నాడు జిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర్, ఏపీ విద్య మరియు సంక్షేమ మౌలిక వసతుల అభివృద్ధి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ సి ఎస్ జీవన్ రెడ్డి ,సంస్థకు చెందిన నర్సింహమూర్తి, ఏ రమేష్, పి ఆర్ శాస్త్రి, తదితరులు పాల్గొన్నారు. స్థానిక ఎంపీపీ పిడతల ఝాన్సీ సాగర్, జడ్పిటిసి సభ్యులు ముక్తా వాసు, స్థానిక ఎంపీటీసీ బింజుబుల్లెయ్య, వంకాయలపడు సర్పంచ్ వడ్డేపల్లి నరసింహారావు, షేక్ జానీ బాషా, బందెల శ్రీనివాసరావు, తదితరులు సహకరించారు. గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ టీ హనుమంతరావు పర్యవేక్షించారు.

వికలాంగునికి ట్రై సైకిల్ అందజేత

విశాలాంధ్ర-మాచర్ల: శ్రీ సత్య సాయి సేవా సమితి కన్వీనర్ జక్కా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పట్టణానికి చెందిన వికలాంగ యువకుడు మాచర్ల రాజారత్నంకు శనివారం ట్రై సైకిల్‌ను అందజేశారు. ఈ సందర్భంగా జక్క శ్రీనివాసరావు మాట్లాడుతూ సమాజంలోని పేదలు, దివ్యాంగులను గుర్తించి వారికి సహాయం చేయడమే తమ సంస్థ లక్ష్యమని, ఈ క్రమంలోనే యువకుడు రాజారత్నంకు రు.9వేల విలువైన ట్రై సైకిల్ ను పంపిణీ చేయడం జరిగిందన్నారు. ట్రై సైకిల్‌ను అందుకున్న రాజారత్నం సత్యసాయి సేవా సమితి సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో సత్య సాయి విద్యా విహార్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వై రమాదేవి, సేవా సమితి సభ్యులు కాలంగి కిరణ్ కుమార్, జల్లా సురేష్, వేముల నరేంద్ర, వేముల వెంకటేష్, నాగ కుమార్, నితిన్ సాయి తదితరులు ఉన్నారు.

పొలం ఒరిజినల్ డాక్యుమెంట్లు పోయినవి

షేక్ ఇస్మాయిల్ తండ్రి సైదులు అను నేను పల్నాడు జిల్లా వెల్దుర్తి మండలం సిరిగిరిపాడు గ్రామ నివాసినై యున్నాను. అయితే నేను హక్కుదారుడినై యున్న గుంటూరు జిల్లా, పత్తిపాడు మండలం, వెంగలయపాలెం గ్రామ పరిధిలోగల య.5.69 సెంట్ల భూమికి సంబంధించిన **డాక్యుమెంట్ నెం. 789/1935** గా గల ఒరిజినల్ డాక్యుమెంట్లు ఈనెల 17న సిరిగిరిపాడు నుండి మాచర్లకు బైక్ పై వెళుతుండగా కనిపించకుండా పోయినవి. ఎంత వెతికిన ననూ కనబడటం లేదు. ఎవరికైనా దొరికిన యెడల **సెల్ నెం. 98483 29985** కు తెలియజేయగలరు.

పాలకులు సేవకులైతేనే దేశాభివృద్ధి

- సీపీఐ జిల్లా కార్యదర్శి సింగరకొండ
- బస్సుయాత్ర విజయవంతం చేయాలని పిలుపు

విశాలాంధ్ర - చీరాల : రాష్ట్రం, దేశం అభివృద్ధి చెందాలంటే పాలకులు ప్రజా సేవకులవ్వాలని సీపీఐ బాపట్ల జిల్లా కార్యదర్శి తస్నీరు సింగరకొండ అన్నారు. శనివారం ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ కార్యాలయంలో సీపీఐ ప్రచారజాతా, బస్సు యాత్ర గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాలకులు ప్రజా ప్రయోజనాలు పక్కన పెట్టి కార్పొరేట్ సంస్థలకు ఊడిగం చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో జగన్ అధికారం చేపట్టిన నాటి నుంచి రివర్స్ పాలన కొనసాగుతుందని, అభివృద్ధి కుంటుపడి, వ్యవసాయ, నీటి పారుదల, పారిశ్రామిక రంగాలు నిర్వీర్యమయ్యాయని అన్నారు. రాష్ట్రాన్ని దేశాన్ని రక్షించాలంటే ప్రజలందరు తమ ఓటు హక్కును సక్రమంగా వినియోగించుకోవాలని అన్నారు. ప్రజా చైతన్యం కోసం సీపీఐ చేపట్టిన ప్రజా జాతా, బస్సు యాత్రను ప్రజా స్వామ్యవాదులు, సీపీఐ సానుభూతి పరులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి బత్తుల శామ్యూల్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విశాఖ స్టీల్ ప్రైవేటీకరణ మానుకొని భూనిర్వాసితులకు ఉద్యోగలివ్వాలని అన్నారు. పోలవరం ప్రాజెక్టును సవరించిన అంచనాల ప్రకారం కేంద్రం నిధులు సమకూర్చాలని, అమరావతినే రాజధానిగా కొనసాగించాలని అన్నారు. రాష్ట్రంలో నూతన పరిశ్రమల ఏర్పాటుతో పాటు, ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయాలన్నారు. సెప్టెంబరు 8న తిరుపతిలో జరిగే భారీ బహిరంగ సభను ప్రజలందరూ పాల్గొని జయప్రదం చేయాలన్నారు. ఏఐటీయూసీ నియోజకవర్గ కార్యదర్శి అచ్యుతుని బాబురావు, చీరాల పట్టణ కార్యదర్శి సైకం రాజశేఖర్, వేటపాలెం మండల కార్యదర్శి డి.వెంకటేశ్వర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మహనీయుల జీవితాలు ఆదర్శనీయం

విశాలాంధ్ర - చీరాల : మహనీయుల జీవితాలు ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి బత్తుల శామ్యూల్ అన్నారు. శనివారం మదర్ థెరిస్సా జయంతి సందర్భంగా పట్టణంలోని ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బత్తుల శామ్యూల్, శీలం రవి మాట్లాడుతూ ఎక్కడో యుగోస్లేవియాలో పుట్టి భారతదేశంలో సేవచేసి భారత రత్న అవార్డు గ్రహించిన మహానీయురాలు థెరిస్సా అన్నారు. నేటి యువత సేవా దృక్పథంతో మెలగాలని ఆకాక్షించారు. అనంతరం ఏఐటీయూసీ నియోజకవర్గ కార్యదర్శి అచ్యుతుని బాబూరావును దుశ్శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీసీ ఫెడరేషన్ నాయకులు ఊటుకూరి వెంకటేశ్వర్లు, విజయ్, బుర్ల సాంబశివరావు జయరాజు తదితరులు పాల్గొన్నారు.

జాబ్‌మేళా సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర-పర్చూరు: నిరుద్యోగ యువత జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని వైసీపీ ఇన్‌చార్జి ఆమంచి కృష్ణమోహన్ తెలిపారు. రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో జాబ్ మేళా గోడపత్రికను శనివారం ఆవిష్కరిచారు. బాపట్ల జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి తమ్మాజీరావు మట్లాడుతూ పర్చూరులోని బీఏర్ అండ్ టీపీ జూనియర్ కళాశాలలో ఈనెల 31న జాబ్ మేళా నిర్వహిస్తున్నామని, 11పైగా ప్రముఖ బహుళ జాతీయ కంపెనీలు హజరవుతాయని తెలిపారు. దీనిలో పదవ తరగతి నుంచి పీజీ, బిటెక్, ఫార్మసీ, డిప్లమా వంటి కోర్సులు పూర్తిచేసిన వారు హజరు కావాలని, అర్హతలను బట్టి ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని, జీతం నెలకు రూ.10 వేల నుండి 25 వేల వరకు ఉంటుందని తెలిపారు. వివరాలకు 9966919485 సంప్రదించాలని కోరారు. సంస్థ ప్రతినిధులు జి.సుధాకర్, జి.నాగవెంకట్, సిహెచ్ రవికిరణ్ ఉన్నారు.

85 మందికి ఉచిత వైద్యసేవలు

విశాలాంధ్ర - చీరాల రూరల్ : రోటరీ క్లబ్ ఆఫ్ క్షీరపురి సహకారంతో శనివారం కామాక్షి కేర్ ఆసుపత్రిలో షుగర్, మోకాళ్ళ నొప్పుల వైద్య శిబిరం జరిగింది. డాక్టర్ మిథున్‌కుమార్ చౌదరి పర్యవేక్షణలో 85 మందికి పరీక్షలు చేసి వైద్యం అందించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి ఎం.డీ తాడివలస దేవరాజు మాట్లాడుతూ పేద,మధ్య తరగతి ప్రజలకు కార్పొరేట్ వైద్యసేవలు తక్కువ ఖర్చుతో అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో నన్నపనేని రామకృష్ణ, బాచిన నాగమల్లేశ్వరావు, డాక్టర్ ఆలపాటి విజయకుమార్, రావి వెంకట రమణ, ఆసుపత్రి జీ.ఎం తాడివలస సురేష్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థినికి ఆర్థిక సాయం

విశాలాంధ్ర - చీరాల రూరల్ : రోటరీ క్లబ్ ఆఫ్ చీరాల ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలలో భాగంగా రోటరీ సామాజిక భవనం నందు వేటపాలెంకు చెందిన విద్యార్థి కంచెర్ల ద్వారకకు శనివారం ఆర్థిక సాయం అందించారు. గుంటూరులో లా కోర్సు మూడవ సంవత్సరం చదువుచున్న విద్యార్థినికి ఫీజ్ నిమిత్తం రోటరీ సీనియర్ సభ్యులు,ప్రముఖ న్యాయవాది బండారుపల్లి హేమంత్ కుమార్ అందించిన ఆర్థిక సహాయం రూ.11 వేలు అందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ న్యాయవాద వృత్తిలో బాగా రాణించి, పేదలకు సేవచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మామిడాల శ్రీనివాసరావు, పోలుదాసు రామకృష్ణ, రోటరీ సభ్యులు, విద్యార్థిని, తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

నేపాల్ యువకుడి ఆత్మహత్య

విశాలాంధ్ర - చీరాల : పట్టణంలోని పాపారాజు తోటకు వెళ్లే దారిలో విశ్వ బ్రాహ్మణ కాంప్లెక్స్ వెనుక వైపు చెట్టుకు ఊరేసుకొని ఓ యువకుడు బలవర్మణా నికి పాల్పడ్డారు. మృతుడు సుశాంగ్ (20) నేపాల్ రాష్ట్రానికి చెందిన వ్యక్తిగా పోలీసులు గుర్తించారు. చీరాలలోని ఓ ప్రముఖ రెస్టారెంట్‌లో సప్లయర్‌గా పనిచేస్తూ ఉంటాడు. నేపాల్‌కు చెందిన కొంతమంది తమ కుటుంబ సభ్యులు పాపరాజుతోటలో అద్దెకు ఉంటారు. అయితే శుక్ర వారం రాత్రి అందరితో సరదాగా మాట్లాడిన వ్యక్తి తెల్లవారే సరికి చెట్టుకు ఉరివేసుకొని ఉండటంతో బంధవులు ఆందోళన గురయ్యారు. వెంటనే పోలీసులకు సమాచారం అందించడంతో ఒకటో పట్టణ సీఐ మల్లి కార్జునరావు సంఘటన స్థలానికి చేరుకొని యువకుని మృతిపై విచారణ చేపట్టారు. బంధువుల నుంచి పలు వివరాలు సేకరించారు. పోలీసులు కేసు నమోదు చేసి పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని చీరాల ఏరియా వైద్యశాలకు తరలించారు. మృతుడు ఆత్మహత్యకు కారణాలు తెలియాల్సి ఉందని పోలీసులు తెలిపారు.

గ్రేస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కంటి వైద్య శిబిరం

విశాలాంధ్ర - వేమూరు : పేదవారిని ఆదుకునేం దుకే గ్రేస్ ఫౌండేషన్ స్థాపించారని గ్రేస్ ఫౌండే షన్ వ్యవస్థాపక అధ్య క్షులు ఖైతేపల్లి షాలెం రాజ్ పేర్కొన్నారు. శని వారం మండలంలోని చావలి గ్రామంలో తెలుగు బాప్టిస్ట్ చర్చి ఆవరణలో ఉచిత కంటి పరీక్షల మెడికల్ క్యాంపును ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా కైతేపల్లి షాలెంరాజు మాట్లాడుతూ ఉచిత మెడికల్ క్యాంపు ద్వారా,కంటి పరీక్షలు చేసి అవసరమైన వారికి ఉచితంగా కళ్ళజోళ్ళు,శుక్లాలు ఉన్నవారికి ఉచిత ఆపరేషన్ కూడా చేయడం జరుగుతుందన్నారు. మెడికల్ క్యాంపును సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సంస్థ ప్రచార కార్యదర్శి యన్నం సురేష్, ఎల్వి ప్రసాద్ కంటి వైద్యశాల టెక్నీషియన్ రంజిత్, సాయిరాం, కూరేటి మాణిక్యరావు, కూచిపూడి సురేష్ నాని, పచ్చి గల అనిల్, సురేష్, ఎల్వి ప్రసాద్, ఐ ఇన్స్టిట్యూట్ టెక్నీషియన్లు అహల్య, సరళ, బాజీ, గ్రామస్తులు పాల్గొన్నారు.

సేవాభావం కలిగి ఉండాలి

విశాలాంధ్ర - వేటపాలెం : విద్యార్థులు చిన్నతనం నుండి సేవాభావం కలిగి ఉండి,పెద్దలు గురువులతో వినయ విధేయతలతో మెలగాలని చీరాల ప్రేమ హాస్పటల్ అధినేత రొటేరియన్ ఐ.బాబురావు అన్నారు.వేటపాలెం రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో జీవీకేసీ హాస్టల్లో(ఏంఫర్‌సేవ) 50 మంది విద్యార్థులకు నోట్ పుస్తకాలను,పెన్నులను శనివారం అందజేశారు. నోట్ పుస్తకాలను పెన్నులను అందజేసిన డాక్టర్ బాబురావుకు వేటపాలెం రోటరీ క్లబ్ తరఫున ధన్యవాదాలు తెలిపారు. రోటరీ అధ్యక్షులు బట్ట మోహన్‌రావు,కార్యదర్శి ఏవి సురేష్, గర్ల్స్ హై స్కూల్ హెచ్‌ఎం వి దుర్గాప్రసాద్, రాఘవేంద్ర స్వామి,క్లబ్ సభ్యులు ప్రతి వెంకట సుబ్బారావు, పొగడ దండ రవికుమార్, డాక్టర్ కారంచేటిశివరామకృష్ణ, ఖదీర్ భాష, ఉపాధ్యాయులు ప్రసాద్, సూపర్వైజర్ సబ్జా పుష్పవల్లి పాల్గొన్నారు.

భవిష్య మాంటిస్సోరిలో ఇంటర్నేషనల్ డాగ్స్ డే

విశాలాంధ్ర - బాపట్ల : పట్టణంలోని భవిష్య మాంటిస్సోరీ స్కూల్ నందు ఇంటర్నేషనల్ డాగ్స్ డే నీ ఘనంగా నిర్వహించారు. హాపర్ అనే డాగ్ ని క్యాంపస్ కి తీసుకువచ్చి కుక్కలు మనుషులతో ఎలా మెలుగుతాయనే విషయాన్ని పిల్లలకు లైఫ్ స్కిల్స్ వివరించారు. చిన్నారులు హాపర్తో కొంత సేపు ఆడుకొని తరువాత స్కూల్ అధ్యాపకులు కుక్కలు మనుషుల పట్ల ఎలా విశ్వాసంగా మెలుగుతాయన్నారు.

పేకాట స్థావరంపై పోలీసుల దాడులు

విశాలాంధ్ర -పిట్టలవానిపాలెం : పేకాట స్థావరంపై దాడులు నిర్వహించామని చందోలు ఎస్ఐ ఎస్.రాజశేఖర్ తెలిపారు. అయన మాట్లాడుతూ మండల కేంద్రమైన పిట్టలవానిపాలెంలోని ఓ ఖాళీ స్థలంలో పేకాట ఆడుతున్నారనే సమాచారంతో స్థావరం పై దాడులు నిర్వహించి 7 మందిని అదుపులోకి తీసుకున్నామని తెలిపారు. రూ.4820 నగదును స్వాధీనం చేసుకుని వారిపై కేసు నమోదు చేశామని తెలిపారు. మండలంలో ఎవరైనా చట్ట వ్యతిరేక అసాంఘిక కార్యకలాపాలు నిర్వహిస్తే కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

'ఓటు ఉందో లేదో రోజూ చూసుకోవాల్సి వస్తుంది'

విశాలాంధ్ర - వేమూరు : ఓటర్ల జాబితాలో తమ ఓటుందో లేదో ప్రతిరోజు చూసుకోవాల్సిన పరి స్థితులు దాపురించాయని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు నక్కా ఆనందబాబు అన్నారు. శని వారం వేమూరు నియోజకవర్గ ఎన్నికల అధికారి జిల్లా పరిషత్ సీఈవోను కలిసి వినతిపత్రం సమర్పించారు. తెదేపా సానుభూతిపరుల ఓట్లు తొలగించాలన్న మంత్రి నాగార్జున వ్యాఖ్యలపై ఫిర్యాదు చేశారు. ఓట్లు తొలగించాలని మంత్రి చెప్పడమేంటని ప్రశ్నించారు. ఓటర్ల జాబితా రివిజన్ ప్రక్రియలో అధికార పార్టీ జోక్యం పెరిగిందని, ఇతర పార్టీల వారి ఓట్లు తొలగించాలని వైకాపా నేతలు చెబుతున్నారని ప్రతి మండలంలో సుమారు 5 వేల ఓట్లు తొలగించాలని మంత్రి నాగార్జున స్వయంగా కార్యకర్తల మీటింగులో చెప్పారని, ప్రభుత్వ కార్యాలయంలో పార్టీ కార్యకర్తల సమావేశం పెట్టినందున చర్యలు తీసుకోవాలని నియోజకవర్గ ఎన్నికల అధికారిని కోరినట్లు ఆనంద్‌బాబు తెలిపారు. ఇప్పటికే రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారికి ఈ ఘటనపై మెయిల్ ద్వారా ఫిర్యాదు చేసినట్లు చెప్పారు. వైకాపా ఎంపీలు కేంద్ర ఎన్నికల కమిషనర్‌ను కలవటంపై స్పందిస్తూ, దొంగే దొంగ అన్నట్లుగా ఉందని వ్యాఖ్యానించారు. తక్షణం ఫిర్యాదుపై స్పందించి ఓట్ల సవరణపై జరుగుతున్న తొలగింపులో జోక్యం చేసుకోవాలని ఎన్నికల అధికారి కోరినట్లు తెలియజేశారు.

ది బాపట్ల కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ చైర్‌పర్సన్ ఏకగ్రీవ ఎన్నిక

విశాలాంధ్ర - బాపట్ల : బాపట్ల కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ బాపట్ల పాలకవర్గం చైర్మన్ ఎన్నిక ఏకగ్రీవంగా జరిగింది. పాలకవర్గం ఎనిమిది మందిలో ఏడుగురు హాజరైయ్యారు. అనంత నగేష్ ప్రతిపాదించగా బొమ్మిశెట్టి హరినాధ మురళి బలపరిచిన గరినేపూడి వెంకటేశ్వరరావును శనివారం ఎన్నికున్నారు. ఇతర నామినేషను రానందున ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటించారు. ఎలక్షన్ ఆఫీసర్ కే లలిత కుమారి, అసిస్టెంట్ రిజిస్ట్రార్, ఉప విభాగ సహకార అధికారి బాపట్ల, సహాయ అధికారిగా పి.మురళి మోహన్ రెడ్డి, అసిస్టెంట్ రిజిస్టర్ రేపల్లె ఎన్నికల ప్రక్రియను జరిపించారు. ఈ కార్యక్రమంలో బొమ్మిశెట్టి హరినాధ మురళి, అనంత నగేష్ బాబు, ఇనుప గోళ్ళ రంగారావు, బి.వి.ఎస్.శాస్త్రి, జోగి ఆనందరావు, కె.ఉమా మహేశ్వరరావు, ఆఫీస్ సెక్రటరీ ఏ.రామగోపాల్, డైరెక్టర్లు ఉన్నారు.

విషజ్వరాలతో అల్లాడుతున్నా చలనం లేదా..?

- మురకుండపాడులో సీపీఐ బృందం పర్యటన

విశాలాంధ్ర - బాపట్ల : విష జ్వరాలతో ప్రజలు అల్లాడుతున్న ప్రజాప్రతినిధులు, అధికారులు చలనం లేకుండా వ్యవహరిస్తున్నారని సీపీఐ జిల్లా సీనియర్ నాయకులు జేబీ శ్రీధర్ తెలిపారు. బాపట్ల మండలం మురకొండపాడు గ్రామంలో సిపిఐ జిల్లా బృందం శనివారం పర్యటంచి గ్రామంలో పరిస్థితులు అడిగి తెలుసుకున్నారు. విషజ్వరాలతో భాదపడుతున్న వారిని పరామర్శించి అందుతున్న వైద్యసేవల వివరాలు తెలుసుకున్నారు. శ్రీధర్ మాట్లాడుతూ గ్రామంలో ప్రతి ఇంటిలోనూ ఒకరి నుంచి ఇద్దరు విషజ్వరాలతో విలవిలలాడుతున్నప్పటికీ అధికారులు ప్రజా ప్రతినిధులు ఏమాత్రం స్పందించడం లేదని తెలిపారు. ఆర్డీవో రవీందర్ స్పందించిన కింది స్థాయి అధికారులు స్పందన కరువైందని దీనికి కారణం రాజకీయ నాయకుల ఒత్తిడి చేయటమే అన్నారు. కంకటపాలెం చేపల చెరువుని శుభ్రం చేసే సమయంలో చెరువు మురుగు నీటిని మురకొండపాడు మంచినీటి చెరువులోకి మళ్ళించడం వలన ఆ గ్రామంలో ఉన్న వారందరూ కలుషితమైన నీరుత్రాగి విష జ్వరాల బారిన పడ్డారన్నారు.గ్రామంలో డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేనందున వ్యర్థాలు అన్నీ అదే మంచినీటి చెరువులోకి చేరుతున్నాయన్నారు. ఇంతటి దారుణమైన పరిస్థితిలో జీవనం సాగిస్తున్న గ్రామంలో పర్యటించిన వైసిపి నాయకులకు ఇవీ ఏమి కనపడకుండా గ్రామం ప్రశాంతంగా ఉందనటం హాస్యస్పదం అన్నారు. కళ్లు ఉండి చూశారా కళ్లు లేవా అని ప్రశ్నించారు.వైసీపీకి దళితుల పైన ఎంత ప్రేమ ఉందనేది పరిస్థితిని బట్టి అర్థం చేసుకోవచ్చన్నారు. గడపగడపకు మన ప్రభుత్వం అనే కార్యక్రమం పేరు వైసిపి నాయకులు ప్రతి గ్రామంలో పర్యటించి ప్రభుత్వ భూములు ఎక్కడ ఉన్నాయి. అసైన్డ్ భూములు ఎంత విస్తీర్ణం ఉంది అనే వివరాలు కోసం మాత్రమే పర్యటిస్తున్నారన్నారు. కార్యక్రమం ద్వారా ప్రజలకు ఏ మాత్రం ఉపయోగం లేదన్నారు. ఇసుక క్వారీలు తీయటానికి ఎక్కడెక్కడ ఏ భూములు అనుకూలంగా ఉన్నాయి అనే వివరాలు కోసం మాత్రమే ఎమ్మెల్యే కోన పర్యటన ఉంటుందన్నారు. వైసీపీ నాయకులు కోకి రాఘవరెడ్డి గ్రామంలో విషజ్వరాలు ఉంటే వచ్చి చూసి విషప్రచారం చేస్తున్నారని విద్దూరంగా మాట్లాడారన్నారు. గవిని కృష్ణమూర్తి మాట్లాడుతూ పశువుల వ్యర్థాలు అంతా కాలువలో వస్తున్నా ఆయన పశువుల వ్యర్థాలను కప్పి పుచ్చుకునేందుకు తప్పుడు ప్రచారం చేస్తున్నారన్నారు. వైసీపీ నాయకులు ప్రజా సమస్యలను పట్టించుకోవటం మాని దుర్మార్గాలు అన్యాయాలకు పాల్పడుతున్నారన్నారు. అనారోగ్యానికి గురైన ప్రతి రోగికి రూ. 2 లక్షలు ఆర్థికసాయం అందించి కార్పొరేట్ వైద్యం చేయించాలన్నారు. గ్రామంలో డ్రైనేజీ వ్యవస్థను వెంటనే మెరుగుపరచి శుద్ధి చేసిన మంచినీటిని ప్రతి ఇంటికి అందించాలి అని సిపిఐ పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నాం అన్నారు.ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు బక్కా వెంకటరామకృష్ణారెడ్డి, విష్ణువర్ధనరెడ్డి, శ్రీనివాసరెడ్డి, పెద్దకనకారెడ్డి తదితరులున్నారు.

హానికరమైన ఆహారపదార్థాలకు దూరంగా ఉండాలి : విలియమ్స్

విశాలాంధ్ర - బాపట్ల : రంగులు, రసాయనాలు వినియోగించి తయారు చేసే ఆహార పదార్థాలకు విద్యార్థులు దూరంగా ఉండాలని జిల్లా సివిల్ సప్లయ్ అధికారి ఇ.బి. విలియమ్స్ సూచించారు. శనివారం సరస్వతి స్మారక ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు కన్స్యూమర్ క్లబ్స్ అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఆరోగ్యకరమైన సమాజం ఏర్పాటుకు ప్రతి విద్యార్థి కృషి చేయాలన్నారు. నగదు చెల్లించి కొనుగోలు చేసే వస్తువుల్లో కల్తీ పదార్థాలు, నకిలీ వస్తువులను క్షుణ్ణంగా పరిశీలించాలని కోరారు. కొనుగోలు చేసే వస్తువులపై తయారీ సంస్థ పేరు, తయారు చేసిన తేదీ, వినియోగానికి చివరి తేదీ చూసి తప్పని సరిగా రశీదు పొందాలని తెలిపారు. తల్లిదండ్రులకు, చుట్టుప్రక్కల ఉన్నవారికి వినియోగాదారుల రక్షణ చట్టం గురించి వివరించాలని సూచించారు. ఇంటికి వచ్చే గ్యాస్ సిలిండర్ డెలివరీ బాయ్ వద్ద గ్యాస్ తూకం సరిచూసుకుని బిల్లులో ఉన్న మొత్తం మాత్రమే చెల్లించాలన్నారు. అధికంగా వసూళ్లు చేస్తే పౌర సరఫరాల శాఖ టోల్ ఫ్రీ నంబర్ 1967కు ఫిర్యాదు చేయాలని చెప్పారు. పండ్లు, కూరగాయలపై రంగులు రసాయనాలు వినియోగించే వారిపై, పరిశుభ్రత పాఠించకుండా ఆహారపదార్థాలు తయారు చేసేవారిపై ఫుడ్ సేఫ్టీ అధికారులకు ఫిర్యాదు చేయాలన్నారు. సినిమా హీరోలు, సెలబ్రెటీలతో ఉన్న ప్రకటనలు చూసి వస్తువులను కొనుగోలు చేసి మోసపోవద్దని సూచించారు. వినియోగదాల రక్షణ చట్టం 2019 గురించి, విద్యా ర్థులకు పవర్ పాయింట్ ద్వారా దాసరి ఇమ్మానియేలు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సివిల్ సప్లయ్ డిప్యూటీ తహశీల్దార్ ఓంకార్, ప్రధానోపాధ్యాయురాలు రమాదేవి, కన్స్యూమర్ క్లబ్ ఇన్చార్జి ఫాతిమున్నీసా, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. రాష్ట్ర వినియోగదారుల, ఆహార మరియు పౌర సరఫరాల శాఖ రూపొందించిన మేము సైతం పుస్తకాన్ని పాఠశాలకు అందచేశారు.

మానవత్వానికి మారుపేరు మదర్ థెరిస్సా

- వేగేశన నరేంద్ర వర్మ

విశాలాంధ్ర - బాపట్ల : మానవత్వనికి మారుపేరు మదర్ థెరిస్సా అని టిడిపి ఇంచార్జి వేగేశన నరేంద్ర వర్మ అన్నారు. మదర్ థెరిస్సా జయంతి సందర్భంగా పట్టణంలోని 1వ వార్డు బేతనీ కాలనీలో జరిగిన కార్యక్రమంలో థెరిస్సా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నరేంద్ర వర్మ మాట్లాడుతూ సేవ యొక్క ఫలితం సంతృప్తి అంటూ సమాజ సేవకే తన జీవితాన్ని అంకితం చేసిన మహోన్నత వ్యక్తి మదర్ థెరిస్సా అన్నారు. పరాయి దేశం నుండి మన దేశానికి వచ్చి మిషనరీస్ ఆఫ్ చారిటీ అనే సంస్థను స్థాపించి 40 ఏళ్ళ పాటు నా అన్నవాళ్ళు ఎవరు లేని అనాథ లకు, కుష్టు వ్యాధిగ్రస్తులకు సేవ చేసి మానవత్వాన్ని చాటుకున్న నిజమైన మాతృమూర్తి అన్నారు. అనాథలంటే దేవుడి పిల్లలు వారికి సేవ చేయడం గొప్ప అదృష్టం అంటూ వేలాది మంది జీవితాల్లో వెలుగులు నింపిన ఆ విశ్వజనని ని నోబెల్ బహుమతి, మన దేశ అత్యున్నత పురస్కారం భారతరత్న అవార్డ్ ఇవ్వడం మనందరికీ గర్వకారణ మన్నారు. ఈ కార్యక్రమంలో సోముల ప్రసాద్, చెన్నుపాటి హైమావతి, బీరం మరి యమ్మ, రమాదేవి, నజ్మ, మునగాల మహాలక్ష్మి, కిరణ్, పిట్టా రాజా రావు, సానాల నరసింహ రెడ్డి, షేక్ ఫరీద్, మందపాటి ఆంధ్రయ, కొల్లూరి వెంకట రావు, దార అశోక్, యలవల వెంకటేశ్వర్లు, పరిశ రమేష్ గౌడ్, చార్లెస్,బొడ్డు గోవింద్, కృష్ణ గౌడ్, భావన్నారాయణ తదితరులు పాల్గొన్నారు.

సాటిమనిషిలోని బాధను తొలగించడమే దైవత్వం

విశాలాంధ్ర - చీరాల : పేదరికం, ప్రేమరాహిత్యంతో బాధపడుతున్న నిస్సహాయులను అక్కున చేర్చుకుని ప్రేమను పంచిన మదర్ థెరిసాని ఎల్లప్పుడూ గుర్తించుకోవాలని పేరాల ఆంధ్రరత్న మునిసిపల్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు బి.సాల్మన్‌రాజు అన్నారు.శనివారం మదర్ థెరిస్సా జయంతి సందర్భంగా పాఠశాలలో విద్యార్థులతో కలిసి ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో సాల్మన్‌రాజు మాట్లాడుతూ విశ్వవ్యాప్తమైన ఆమె నిస్వార్ధ సేవలను,దివ్య చరితను మననం చేసుకోవాలని ఆయన కోరారు.

బావుడా పరిధిలో కార్యదర్శులకు అవగాహన

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : బావుడా పరిధిలో 14 మండలో పరిధిలో ఉన్న పంచాయతీ కార్యదర్శులకు బిల్డింగ్ ప్లాన్ అనుమతులు, లేఅవుట్‌లకు అనుమతులు ఇచ్చే విషయాలపై అనుసరించాల్సిన పద్దతులను వివరించేందుకు అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని బావుడా వైస్ చైర్మన్ భానుప్రతాప్ తెలిపారు. బాపట్ల అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ పరిధిలోని 163 గ్రామపంచాయతీ సెక్రటరీలకు కలెక్టరేట్ ప్రాంగణంలోని బావుడా కార్యాలయంలో బావుడా చైర్మన్ దేవినేని మల్లికార్జున రావు,వైస్ చైర్మన్ భాను ప్రతాప్‌లు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బావుడా చైర్మన్ దేవినేని మల్లికార్జున రావు మాట్లాడుతూ పంచాయతీ కార్యదర్శులు చట్టంలోని నియమ నిబంధనలు తప్పక పాటించి పంచాయతీల అభివృద్ధికి తోడ్పడి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆశయాలను నెరవేర్చాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రీజనల్ డిప్యూటీ డైరెక్టర్, టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్, గుంటూరు రీజియన్ బావుడా ప్లానింగ్ అధికారి పి మధు కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సంచారజాతుల సభ జయప్రదం చేయండి

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : వైసీపీ జిల్లా దివ్యాంగుల విభాగం అధ్యక్షులు, సంచారజాతుల రాష్ట్ర కార్యదర్శి చల్లా రామయ్య ఆధ్వర్యంలో రాష్ట్ర సంచార జాతుల భారీ బహిరంగ సభ యొక్క కరపత్రాలను సభ్యులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చల్లా రామయ్య మాట్లాడుతూ సంచారజాతుల కార్పొరేషన్ చైర్మన్ పెంట్రా వీరన్న ఆధ్వర్యంలో భారతదేశ విముక్తి సంచారజాతుల 7 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను రాష్ట్ర సభ రాజమహేంద్రవరంలోని జాంపేటలో ఈ నెల 31 వ తారీకున జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బాపట్ల సంచార జాతుల నాయకులు పొగడ్త సాంబయ్య, కత్తుల గోపి, చల్లా గోపి, రాఘవ తదితరులు పాల్గొన్నారు.

ప్రైవేటు కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే గొట్టిపాటి

విశాలాంధ్ర - బల్లికురవ : అద్దంకి నియోజకవర్గ పరిధిలోని ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ పలు శుభ కార్యక్రమాల్లో పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. జె పంగులూరు మండలం కల్లంవారిపాలెం గ్రామానికి చెందిన భవనం నాగిరెడ్డి వనమ్మ దంపతుల కుమారుడు వేణుగోపాల్ రెడ్డి,నాగభవ్యశ్రీల వివాహ వేడుకకు హాజరై ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.చందలూరు గ్రామంలో పోలేరమ్మతల్లి, పోతురాజు స్వామి నూతన శిలా విగ్రహ పునఃప్రతిష్ఠ మహోత్సవ వేడుకలో పాల్గొని ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు.కొరిశపాడు మండలం మేదరమెట్లలోని సోమవరప్పాడు గ్రామానికి చెందిన గోలి సుబ్బారావు వరలక్ష్మీ దంపతుల కుమారుడు వివాహానికి హాజరై అజయ్‌ను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. తిమ్మనపాలెం గ్రామంలో కోకా వారి నూతన వస్త్ర బహుకరణ వేడుకకు హాజరై చిన్నారి నాగసాయి శివదీక్షకు ఆశీస్సులు తెలిపారు. బల్లికురవ మండలం వి.కొప్పెరపాడు గ్రామంలో పూరేటి మోహన్‌రావు సుబ్బాయమ్మ దంపతుల కుమారుని వివాహంలో హాజరై శివకోటేశ్వరరావుకు శుభాకాంక్షలు తెలిపారు.వల్లాపల్లి గ్రామానికి చెందిన పరుసు ప్రేమ్ ప్రసాద్‌బాబు నూతన గృహప్రవేశం వేడుకలో పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.కొమ్మినేనివారిపాలెం గ్రామానికి చెందిన గోగినేని సంజీవయ్య రమాదేవి దంపతుల కుమారుని వివాహం సందర్భంగా హాజరై వరుడు అజయ్‌కు శుభాకాంక్షలు తెలిపారు.గొట్టిపాటి వెంట ఆయా గ్రామాల తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

విశాలాంధ్ర బాపట్ల జిల్లా

ఓటర్ల తొలగింపు దరఖాస్తులను పరిశీలించాలి

విశాలాంధ్ర-అద్దంకి : ఓటర్ల జాబితాలో తొలగింపుల దరఖాస్తులను పక్కాగా పరిశీలించాలని కలెక్టర్ పి.రంజిత్ బాషా తెలిపారు. మండలంలో ఇటీవల జరిగిన ఓటర్ల జాబితా సర్వే ప్రక్రియపై బిఎల్‌ఓలతో స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శనివారం సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతి పౌరుడికి ఓటు హక్కు ఉండాలని స్పష్టం చేశారు. ఓటర్ల తొలగింపు దరఖాస్తులను పూర్తిగా విచారించాలని సూచించారు. మండలంలో గత ఏడాది జనవరి నుంచి ఇప్పటి వరకు తొలగించిన దరఖాస్తులు, వాటికి సంబంధించిన ధ్రువీకరణ పత్రాలను నిశితంగా పరిశీలించాలన్నారు. ఫామ్-7 పక్కాగా పరిశీలన చేయాలన్నారు. మృతులు,శాశ్వత వలసలు వెళ్లిన వారి దరఖాస్తులు విచారణ నివేదిక ఆధారంగా పునఃపరిశీలించాలన్నారు. సమావేశంలో ఎన్నికల అధికారి ఉమాదేవి, తహశీల్దార్ జివి సుబ్బారెడ్డి, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

పాడి పరిశ్రమకు ప్రభుత్వం ప్రోత్సాహం

విశాలాంధ్ర - బల్లికురవ : మరుమల గ్రామాలలో మహిళలు పాడి పరిశ్రమపై ఎక్కువగా ఆధారపడి జీవిస్తున్నారని పాడి పరిశ్రమను మరింత అభివృద్ధి చేయాలని లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం పాడి పరిశ్రమకు ప్రోత్సాహం కలిగిస్తుందని ఈ అవకాశాన్ని గ్రామాల్లోని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో సిహెచ్ కృష్ణ అన్నారు.శనివారం మండల పరిధిలోని వైదన గ్రామంలో పాడి పశువుల పెంపకానికి కో-ఆపరేటివ్ బ్యాంక్ ద్వారా రైతులకు రుణమేళ నిర్వహించారు. ఎంపీడీవో మాట్లాడుతూ అమూల్ పాల కేంద్రంలో పాలు పోసే రైతులకు ఒక్కొక్క గేద కొనుగోలుకు రూ. లక్ష ,దాన కొనుగోలుకు మరొక రూ.40 వేలు రుణాము మంజూరు చేస్తారన్నారు.బ్యాంకు వారు ఇచ్చిన మొత్తం నెలల కొద్దిగా బ్యాంకులో జమ చేయాలన్నారు.డాక్టర్లు పావని మహేశ్వరరావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మూగజీవాలకు నాణ్యమైన వైద్యం అందించాలని,దృఢ సంకల్పంతో మూగ జీవాలకు సైతం అంబులెన్స్ ఏర్పాటు చేశారన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా మూగజీవాల సంరక్షణ కోసం 1962 నెంబర్‌కి ఫోన్ చేస్తే అంబులెన్స్ నేరుగా రైతు ఇంటి వద్దకే వెళ్లి ఉచితంగా వైద్య అందిస్తానన్నారు.బ్యాంకు వారు అందిస్తున్న రుణాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ రుణమేల ద్వారా 40 మంది రైతులు దరఖాస్తులు చేసుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి మేడ జయలక్ష్మి,మేడ శివదుర్గ, ఏపిఎం సురేంద్రబాబు పిడిసిసి బ్యాంకు సూపర్వైజర్ వీరరాఘవయ్య, శ్రీనివాసరావు రైతులు తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా కరీమున్నీసా

విశాలాంధ్ర - పిట్టలవానిపాలెం : వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా చందోలు గ్రామానికి చెందిన ఎంపీటీసీ సభ్యురాలు షేక్ కరీమున్నీసా నియమితులయ్యారు. పార్టీ అధ్యక్షులు సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రకటించిన జిల్లా కార్యవర్గంలో షేక్ కరీమున్నీసాకు ఎక్జిక్యూటివ్ మెంబర్‌గా స్థానం దక్కింది.ప్రస్తుతం షేక్ కరీమున్నీసా చందోలు ఎంపీటీసీ సభ్యురాలుగా పని చేస్తున్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తనపై ఉన్న నమ్మకంతో వైఎస్ఆర్సిపి జిల్లా కార్యవర్గంలో ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా చోటు కల్పించినందుకు కృషి చేసిన బాపట్ల ఎమ్మెల్యే కోన రఘుపతికి,ఎంపీ మోపిదేవి వెంకటరమణారావుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఇదే స్ఫూర్తితో పార్టీ బలోపేతానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని ఆమె తెలిపారు.ఈ సందర్భంగా ఆమెకు మండల ఎంపీపీ షేక్ బాజీ, వైస్ ఎంపీపీ దెందుకూరు సీతారామరాజు, మండలంలోని ఎంపీటీసీలు, వైసీపీ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు అభినందనలు తెలిపారు.

న్యాయవాదుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

విశాలాంధ్ర - చీరాల : న్యాయవాదుల సమస్యల పరిష్కారనికి తనవంతు కృషి చేస్తానని ప్రకాశం జిల్లా ప్రిన్సిపల్ జడ్జి భారతి అన్నారు.శనివారం చీరాల సినియర్ సివిల్ జడ్జి కోర్టును ప్రకాశం జిల్లా ప్రిన్సిపాల్ జడ్జి భారతి విజిట్ చేశారు. అమెకు బార్ అసోసియేషన్ అధ్యక్షులు రమేష్ బాబు అద్వర్యంలో న్యాయవాదులు మర్యాదపూర్వకంగా అహ్వానించి శాలువాతో సత్కారించారు. అనంతరం మధర్ ధేరిస్సా జయంతిని పురష్కరించుకొని థెరిస్సా చిత్రపటానికి జిల్లా జడ్జి భారతి నివాళులర్పించారు.అనంతరం జూనియర్ న్యాయవాదులకు సివిల్ ప్రోసిజర్ బుక్స్‌ను అమె అందజేశారు.ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి సుధాఅడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి నిషాద్ నాథ్, న్యాయవాదులు కరవది బాను ప్రకాష్, బుదరాజు శశి కిరణ్,ఎం.రవికుమార్,షేక్ సిరాజ్, తారకరామారావు, ఎం.సతీష్ రెడ్డి, టి.శకుంతల, బి బాలసుబ్రమణ్యం పాల్గొన్నారు.

థెరిస్సా నేటి యువతకు ఆదర్శం

విశాలాంధ్ర - చీరాల : ప్రార్థించే పెదాల కన్నా సహాయం చేసే చేతులు మిన్న అని తన జీవితాన్నే ప్రపంచానికి ఆదర్శంగా తెలిపిన మహానీయురాలు మదర్ థెరిస్సా అని చీరాల ఏరియా హాస్పిటల్ సూపర్నెంట్ సుభాషిణి అన్నారు.శనివారం మదర్ థెరిస్సా జయంతి సందర్భంగా ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో ప్రజావేదిక రాష్ట్ర కార్యదర్శి గుమ్మడి ఏసురత్నం మాట్లాడుతూ మహానీయురాలు జీవితం నేటి యువతకు ఆదర్శమని,మదర్ థెరిస్సా సేవ గుణాన్ని నేటి యువత ఆచరణలో పెట్టాలన్నారు.

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : మదర్ థెరిస్సా 114వ జయంతి సందర్భంగా కవిత సర్వీస్ సొసైటీ ఆర్గనైజేషన్ అధ్యక్షులు గుదె రాజారావు ఆధ్వర్యంలో మదర్ థెరిస్సా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో క్రిడ్స్ స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు డాక్టర్ డేవిడ్‌రాజు మాట్లాడుతూ ప్రార్థించే పెదవుల కన్నా సాయం చేసే చేతులు మిన్న అని ప్రపంచానికి కొత్త ఒరవడి తీసుకొచ్చిన మహోన్నత వ్యక్తి మదర్ థెరిస్సా అన్నారు.గుదే రాజారావు మాట్లాడుతూ భారతదేశంలో మొట్టమొదటిసారిగా కలకత్తా మహా పట్టణానికి వచ్చి అక్కడ ఎన్నో సేవా కార్యక్రమాలు పేద ప్రజలకు చేశాన్నారు. అనాథలంటే దేవుడి పిల్లలు వారికి సేవ చేయడం గొప్ప అదృష్టం అంటూ వేలాది మంది జీవితాల్లో వెలుగులు నింపిన ఆ విశ్వజనని నోబెల్ బహుమతి గ్రహీత, సెయింట్ మదర్ థెరిస్సా అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో దాసరి ఇశ్రాయేలు, ఒంటిని సంజీవరావు, నల్లమోతు సామిల్, గుదే కార్తీక్, చింత యెహోషువ, తదితరులు పాల్గొన్నారు.